

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 13 | సెప్టెంబర్ | 2025 | పేజీలు : 22


## విద్యారంగంపై ప్రజా ప్రభుత్వం
# ప్రత్యేక దృష్టి



- త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ల్యాబ్ ల ఏర్పాటు
- పది పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి
- కాస్మొటిక్, డైట్ చార్జీలు పెంపు నాణ్యమైన విద్య, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం
- మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి
- రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/మహ ముత్తారం సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్: విద్యారంగంపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లాలోని అన్ని పాఠశాలల్లో యుద్ధ ప్రాతిపదికన ఏఐ లాబ్స్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో 2 కోట్ల 30 లక్షలతో నిర్మించిన కేజీవిబి జూనియర్ కళాశాల భవన ప్రారంబోత్సవం,మండలంలోని వివిధ గ్రామాల్లో 70 లక్షలతో నిర్మించనున్న అంతర్గత రహదారుల నిర్మాణానికి, 72 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడి భవనాలు, 7 గ్రామ పంచాయతీల్లో 1 కోటి 40 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి మిగతా 5లో..

ఓడేడు గర్మిళ్లపల్లి మానేరు వాగులో
## చిక్కుకున్న ట్రాక్టర్లు

- సహాయక చర్యలు ముమ్మరం చేసి కాపాడిన పోలీసులు
- సంఘటన స్థలానికి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్
- కలికోటపల్లిలో ఇసుక అనుమతులు లేవు తహసిల్దార్ కే విజయలక్ష్మి



టేకుమట్ల సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం లోని గర్మిళ్లపల్లి మానేరు వాగులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఇసుక తరలిస్తున్న 9 ట్రాక్టర్లు ఏడుగురు కూలీలు అకస్మాత్తుగా వచ్చిన వరద మధ్యలో చిక్కుకుపోయారు. అది గమనించిన మిగతా 2లో..

3 లో

# బొడ్డెమ్మ తెలంగాణ సాంప్రదాయానికి ప్రాణం





- ఓరుగల్లు పల్లెల్లో మొదలైన బొడ్డెమ్మల సందడి
- బతుకమ్మకు ముందు తొమ్మిది రోజుల వేడుక
- బొడ్డెమ్మ పర్వంతో బతుకమ్మ సీజన్‌కు శ్రీకారం
- బొడ్డెమ్మ వేడుకలకు పట్టణాల్లోనూ పురోగమనం
- బతుకమ్మకు ముంగిట బొడ్డెమ్మల సందడి ప్రారంభం
- తెలంగాణ పల్లెల్లో ప్రారంభమైన బొడ్డెమ్మ వేడుకలు

యూరియా కోసం రైతులు
## గోస పడుతుంటే పట్టించుకోని సీఎం

- గోస పడుతుంటే పట్టించుకోని సీఎం
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు
- వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై రైతుల ధర్నా
- మద్దతు తెలిపిన ఎర్రబెల్లి...
- అరెస్టు చేసిన పోలీసులు



7 లో

## కుమారుని జ్ఞాపకార్థంగా పుస్తకాలు,స్కూల్ యూనిఫామ్ ల పంపిణీ



ఇనుగుర్తి, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ (సూర్య):ఇనుగుర్తి మండలంలోని చిన్న ముప్పారం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో శుక్ర వారం విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ లు మరియు పెన్నుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పౌర సమాచార



అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్,ఇనుగుర్తి మండల ఎమ్మార్వో తరంగిణి మరియు స్థానిక మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి, పిఎసిఎస్ చైర్మన్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా డిపిఆర్ఓ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఇసంపెల్లి సాయికుమార్ సంధ్య కుమారుడు భరత్ తేజ్ చెరువులో ఈత కోసం వెళ్ళి చనిపోవడం చాలా బాధాకరమని,కుమారుని జ్ఞాపకార్థంగా చిన్నముప్పారం హై స్కూల్ మరియు యుపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాల,పెన్నులు స్కూల్ యూనిఫామ్ లు ఇవ్వడం చాలా సంతోషకరమని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో దాతలు ముందుకొచ్చి పాఠశాలలను అభివృద్ధి చేసే విధంగా గ్రామ పెద్దలు కూడా ముందుండాలని అన్నారు.అనంతరం సాయికుమార్ సంధ్య పాల్గొని పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ తమ కుమారుని జ్ఞాపకార్థంతో విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్,పెన్నులు,పుస్తకాలు ఇవ్వడం ప్రతి మనిషిలో తమ కుమారుడిని చూసుకుంటామని గత కొన్ని రోజులు ముందు తమ కుమారుడు చెరువులోకి ఈత కోసం వెళ్ళి చెరువులో పడి చనిపోవడం జరిగిందని అన్నారు.పిల్లలు తల్లిదండ్రులకు తెలియకుండా ఎటు వెళ్లకూడదని ఈత కోసమని సెల్ఫీలని ఏ ఇతర కారణాల వలన తల్లి దండ్రులతో చెప్పకుండా బయటికి వెళ్లకూడదని అన్నారు.తన కుమారుని జ్ఞాపకార్థంతో పుస్తకాలు మరియు 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థినులకు సుమారుగా 40 జతల పంజాబీ స్కూల్ యూనిఫామ్ లు మరియు 200 పుస్తకాలు,పెన్నులు తమ కుమారుడు ఇసంపెల్లి భరత్ తేజ్ జ్ఞాపకార్థంతో పిల్లలందరికీ బహూకరించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎమ్ యుపిఎస్ హెచ్ఎమ్ మాజీ సర్పంచ్ లు దర్శనం బిక్షపతి, చీకటి ప్రవీణ్, పిఎసిఎస్ చైర్మన్ గుండా వెంకన్న, ఎంపిటిసి కదిరే జగన్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాలేరు శివాజీ, సాంస్కృతిక సారథి దర్శనం యుగేందర్,దర్శనం వీరన్న, గ్రామ హెల్త్ అసిస్టెంట్ ఏఎన్ఎమ్ మాధవి,ఆశలు దర్శనం ఏకాంబరం,వీరయ్య,వివేక్, వెంకటేష్, లక్ష్మీ గణపతి, అన్వేష్ హేమావతి,సారయ్య నారాయణ,వెంకటయ్య నాగమ్మ,విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## ఓడేడు గర్మిళ్లపల్లి మానేరు వాగులో చిక్కుకున్న ట్రాక్టర్లు

మొదటి పేజీ తరువాయి..

పరిసర ప్రాంత ప్రజలు 100కు ఫోన్ చేయగా అప్రమత్తమైన టేకుమట్ల ఎస్ ఐ దాసరి సుధాకర్ సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తుల సహకారంతో సహక చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న భూపాలపల్లి అదనపు కలెక్టర్ పి అశోక్ కుమార్, ఆర్డీవో రవి, తహసిల్దార్ కే విజయలక్ష్మి, చిట్యాల సిఐ డి మల్లేష్ యాదవ్ సంఘటన స్థలానికి చేరుకొని అత్యంత చాకచక్యంగా గ్రామస్తుల సహాయంతో తాడు ( రోప్ )ద్వారా ఏడుగురు కూలీలను వరదలో నుంచి సురక్షితంగా కాపాడారు. అనంతరం చిట్యాల సిఐ డి మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం రోజువారిగా ఇసుక తరలించే ట్రాక్టర్లలో ఇసుక లోడ్ చేస్తున్న క్రమంలో మానేరు వాగులో అకస్మాత్తుగా వరద ఉధృతి పెరిగిందని, కూలీలందరూ మానేరు దాటే ప్రయత్నం చేయగా వరద ఉధృతి తట్టుకోలేక మానేరు వాగులోనే చిక్కుకున్నారని, విషయం గమనించిన కొందరు వ్యక్తులు 100కు డయల్ చేయగా వెంటనే సహాయ చర్యలు చేపట్టి ట్రాక్టర్ డ్రైవర్లను కూలీలను కాపాడాలని భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు ఆదేశాల మేరకు టేకుమట్ల ఎస్ఐ దాసరి సుధాకర్ పోలీస్ సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని గ్రామస్తుల సహాయ సహకారాలతో రోప్ ( తాడు) ద్వారా ట్రాక్టర్ డ్రైవర్లను కూలీలను సురక్షితంగా కాపాడారు అని, ఈ ఘటనలో ఇలాంటి ప్రాణహాని జరగలేదని, వరదలు చుట్టుకున్న ట్రాక్టర్లను కొన్నింటిని రక్షించామని, మరికొన్ని మానేరు వాగులోని వరదలో మునిగిపోయాయని చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి మల్లేష్ యాదవ్ తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి నియోజకవర్గం కు



చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల చలి వాగు పరివాహక ప్రాంతం నుంచి ఇసుక తరలింపుకు అనుమతి ఉందని, టేకుమట్ల మండలంలోని కలికోట పల్లి శివారులో ఇసుక తరలింపులకు ఎలాంటి పరిమిషన్లు లేకున్నా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వ్యక్తులు ఇసుకను తరలించే క్రమంలో మానేరు వాగులో వరదలో ట్రాక్టర్లతో సహా ఇరుక్కుపోయారని తహసిల్దార్ కే విజయలక్ష్మి తెలిపారు.మండల కేంద్రంలోని ఈ కార్యక్రమంలో చిట్యాల ఎస్ఐ శ్రావణ్ కుమార్, టేకుమట్ల ఎస్ఐ దాసరి సుధాకర్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, పోలీస్ కానిస్టేబుల్ మహేందర్, హెడ్ కానిస్టేబుల్ సతీష్, హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.





## అభివృద్ధిలో రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్నాం

**నాడు పాదయాత్రలో నా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తున్న**

**ఇచ్చిన మాట ప్రకారం 80 శాతం పనులను పూర్తి చేసాం**

**4, 53 వ డివిజన్ లలో 92.50 లక్షలతో అభివృద్ధి**

**పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**

హనుమకొండ, సెప్టెంబర్ 12 ,మేజర్ న్యూస్: అభివృద్ధిలో రాజకీయాలకు అతీతంగా ప్రజల కోసం పనిచేస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం నియోజకవర్గ





పరిధిలోని 4 వ డివిజన్ జ్యోతి బసు నగర్ ,53 వ డివిజన్ సరస్వతి నగర్ లో రూ.92.50 లక్షలతో అంతర్గత రోడ్లు,సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి కాలనీల పరిస్థితులను పరిశీలించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతు నాడు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన అభివృద్ధి హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ 80 శాతం పనులను పూర్తి చేశామని తెలిపారు. శంకుస్థాపన చేసిన అనతికాలంలో పనులు పూర్తి అయ్యేలా చేస్తున్నామని తెలిపారు. గతంలో వర్షాకాలం వస్తే వరదలో హనుమకొండ అనే శీర్షికలు ఉండేవి అని ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒకటి రెండు మినహా వరద ప్రభావిత ప్రాంతాలు లేకుండా చేసుకున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో పశ్చిమ నియోజకవర్గం ఇతర నియోజకవర్గాలకు ఆదర్శవంతంగా ఉండేలా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ప్రజల సహకారం ఉండాలని వెల్లడించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబేద్కర్ రాజు, పల్లకొండ సతీష్, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, ఎర్రం మహేందర్ ఆయా డివిజన్ ల అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, బాబాయ్ మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు,అధికారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# బొడ్డెమ్మ తెలంగాణ సాంప్రదాయానికి ప్రాణం



ఓరుగల్లు పల్లెల్లో మొదలైన బొడ్డెమ్మల సందడి

బతుకమ్మకు ముందు తొమ్మిది రోజుల వేడుక

బొడ్డెమ్మ పర్వంతో బతుకమ్మ సీజన్కు శ్రీకారం

బొడ్డెమ్మ వేడుకలకు పట్టణాల్లోనూ పురోగమనం

బతుకమ్మకు ముంగిట బొడ్డెమ్మల సందడి ప్రారంభం

తెలంగాణ పల్లెల్లో ప్రారంభమైన బొడ్డెమ్మ వేడుకలు





వెంకటాపురంనూగూరు సెప్టెంబర్ 12 సూర్య మేజర్ న్యూస్: ధాన్యపు దేవత 'బొడ్డెమ్మ'కి గ్రామీణ తెలంగాణ ఘన సాంస్కృతితెలంగాణ ప్రాంతానికే తలమానికంగా బాసిల్లుతూ యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్న సాంస్కృతిక పర్వం బతుకమ్మ. ఆ బతుకమ్మ పర్వానికి కచ్చితంగా తొమ్మిది రోజుల ముందు గ్రామీణ ప్రాంతాల్లో ప్రారంభమయ్యే వేడుకే బొడ్డెమ్మల పర్వం. భాద్రపద బహుళ పంచమి అయిన గురువారం నుంచి బొడ్డెమ్మల పర్వానికి శ్రీకారం చుట్టారు.

ఆధునికత ఎంత పెరిగినా పట్టణ ప్రాంతాలతో సహ ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తుండటం విశేషం. బొడ్డెమ్మలు మహాలయ అమావాస్య వరకు అంటే బతుకమ్మ పండగ తొలినాటి వరకు జరుపుకొని బొడ్డెమ్మలను నిమజ్జనం చేసి బతుకమ్మలకు శ్రీకారం చుడుతారు. పెళ్లిగాని యువతులు, పిల్లలు వారితో పాటు ముత్తయిదువులు బతుకమ్మ పర్వానికి ఎంతో ప్రాధాన్యమిస్తారో ఈ బొడ్డెమ్మకు కూడా అదే ప్రాధాన్యంతో ఆడుకోవడం విశేషం.

**బొడ్డెమ్మ అంటే...** బొడ్డెమ్మ అంటే ధాన్యరాశి, ధాన్యపు కుప్ప అని వాడుకలో ఉంది. బొడ్డెమ్మను పుట్ట మట్టితో అందంగా పేర్చి చెక్కపీటపై చతురస్రాకారంగా ఐదు దొంతరలుగా పేర్చి ఒకదానిపై ఒకటి త్రిభుజాకారంగా పేరుస్తారు. బొడ్డెమ్మను ఉద్రాక్ష, కాకర, కట్ల, బీర, మళ్లి, జాజిపూలతో అలంకరిస్తారు. ఆ తర్వాత శిఖర ప్రదేశాన బియ్యంతో నిండిన చిన్న కలశం, కొత్త వస్త్రం పెడతారు. తమలపాకు, పసుపు గౌరమ్మను ఉంచుతారు.

**బతుకమ్మ....** సాయంకాలం ఇంటి ముందు అలికి ముగ్గులు పెట్టి ఒక్కోవాడకు ఒక్కరి చొప్పున అన్నట్లుగా గ్రామీణ ప్రాంతాల్లో బొడ్డెమ్మను నిలుపుతారు. ఇరుగు పొరుగు వారు, కన్నెపిల్లలు వచ్చి చప్పట్లు కొడుతూ బొడ్డెమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతారు. బతుకమ్మ పాటల మాదిరిగా బొడ్డెమ్మా.. బొడ్డెమ్మా వలలో.. బిడ్డాలెందరో వలలో అంటూ పాటలు కూడా ప్రత్యేకంగా పాడుకుంటారు. తొమ్మిది రోజులపాటు బొడ్డెమ్మను ఆడుకొని అమావాస్యకు ముందురోజు నీటిలో నిద్రబుచ్చి నిమజ్జనం చేయడం ఆనవాయితీ.

**తొమ్మిది రోజులు.. ఆటపాటలు**

తొమ్మిది రోజులు ఆటపాటల అనంతరం బొడ్డెమ్మను అందంగా అలంకరించి రాగి చెంబులో పోసిన బియ్యం, పప్పు, బెల్లం దినుసులను నైవేద్యంగా తయారు చేసి అందరికి ప్రసాదంగా పంచి చెరువులు, కుంటలు, బావుల్లో గాని బొడ్డెమ్మను నిమజ్జనం చేస్తారు. బొడ్డెమ్మ నిమజ్జనం ముగిసిన మరుసటి రోజు నుంచి బతుకమ్మ ప్రారంభమవుతుంది.

**ఉమ్మడి జిల్లాలో..** వరంగల్ ఉమ్మడి జిల్లాలోని దాదాపు అన్ని గ్రామీణ ప్రాంతాల్లో బొడ్డెమ్మల సాంస్కృతిక పర్వం ప్రారంభమైంది. హనుమకొండ రాగన్న దర్వాజలో కూడా ప్రతియేటా ఆనవాయితీగా మాదిరిగా రజక సంఘం ఆధ్వర్యంలో బొడ్డెమ్మల వేడుకకు శ్రీకారం చుట్టారు. నగరాల్లోనూ అనేక చోట్ల బొడ్డెమ్మలకు శ్రీకారం చుట్టారు. ప్రాచీన సంస్కృతికి నిదర్శనంగా ఈ వేడుకలు జరుపుకోవడం తెలంగాణ ప్రాంతానికే ప్రత్యేకం. అందునా ప్రత్యేకించి వరంగల్ జిల్లా బతుకమ్మ, బొడ్డెమ్మ ఆటలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉండడం విశేషం.

**బతుకమ్మ ప్రాచీన పండుగకు ప్రభుత్వ ఆదరణేది?**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ప్రాచీన పండుగలకు గుర్తింపు ఇచ్చిన ప్రభుత్వం బొడ్డెమ్మ పండుగను గుర్తించకపోవడం వలన పల్లెల్లో పండుగ ప్రాబల్యం తగ్గిపోతోంది. శాస్త్రీయంగా సైన్స్ పరంగా జరుపుకునే వేడుకల్లో బొడ్డెమ్మ ఒకటి. బొడ్డెమ్మ పండుగను ప్రభుత్వం గుర్తించి గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాల్లో ప్రోత్సహించాలని ప్రజలు కోరుతున్నారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు




వరంగల్ లీగల్: సెప్టెంబర్ 12: మేజర్ న్యూస్ (సూర్య): చట్టపరంగా మహిళలకు సమాన హక్కులు ఉన్నాయని,ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ సురేష్ కుమార్ అన్నారు. వరంగల్ జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి సాయికుమార్ ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం వరంగల్ హంటర్ రోడ్డు లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ మహిళా డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసి మహిళల హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి వివిధ రకాల హక్కులు లభించాయని,ఇదే క్రమంలో మహిళలకు సమాన హక్కులు ఉన్నాయన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి మహిళలు అవగాహన పెంచుకొని వాటిని సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారుల నుంచి మొదలుకొని ప్రతి ఒక్కరికి చట్టాలలో ఉన్న హక్కులు వాటిని సద్వినియోగం చేసుకునే అంశంపై ప్రతి ఒక్కరు తెలుసుకున్నప్పుడే న్యాయాన్ని పొందగలుగుతారని సూచించారు. న్యాయ స్థానం అందరికీ అందుబాటులో ఉండి సమాన హక్కులు కల్పిస్తుందని భావించాలన్నారు.మహిళలకు ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైనా,ఇతర సమస్యలు ఉన్న న్యాయస్థానాన్ని ఆశ్రయించి తమను తాము కాపాడుకునే హక్కులు ఉన్నాయని వాటిని వివరించారు.బాలల హక్కులు,బాల్య వివాహ చట్టం,బాల కార్మిక చట్టం,పోక్సో చట్టం,పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నిషేధ చట్టం,అదే విధంగా విద్యార్థులకు మొబైల్ ఫోన్ దుర్వినియోగం వల్ల జరిగే అనర్థాలు గురించి కొన్ని ఉదాహరణగా తీసుకొని వివరించారు.ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీలత,జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ పావని, కళాశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



# హోంగార్డుకి ఆర్థిక సాయం అందించిన సహోద్యోగులు



హనుమకొండ, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ సూర్య: హన్మకొండ ట్రాఫిక్ విభాగంలో హోమ్ గార్డ్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ సతీమణి ఇటీవల అనారోగ్యానికి గురై స్థానిక హాస్పటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు. వైద్య ఖర్చు అధికమవడంతో హోంగార్డ్ శ్రీనివాస్ కు ఆర్థికంగా భారం కావడంతో తన వంతు సహకారం అందించిన ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ సీత రెడ్డి పిలుపు అందుకొని ట్రాఫిక్ సిబ్బంది తన వంతు సహకారంగా జమచేసిన 72వేల రూపాయలకు ఫిక్స్ డిపాజిట్ పత్రాలను ట్రాఫిక్ ఏసీపీ సత్య నారాయణ చేతుల మీదుగా శ్రీనివాస్ పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా నిరుపేద హోమ్ గార్డ్ కుటుంబానికి ఆర్థిక సాయం అదించిన ట్రాఫిక్ సిబ్బందిని ఏసీపీ అభినందించారు. కార్యక్రమంలో హన్మకొండ ఇన్స్ స్పెక్టర్ సీతారెడ్డి,ఎస్. ఐలు కొమురెల్లి, ఫసిద్దీన్, విజయ్ కుమార్ తో ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



## వివి ప్యాట్ ఈవీఎంల గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్: జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం వివి ప్యాట్ ఈవీఎంల గోదాంను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గోదాంలో భద్రపరచిన వివి ప్యాట్ యంత్రాలు, ఈవీఎంల భద్రత, సాంకేతిక పరమైన అంశాలను పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరా పర్యవేక్షణ, సీల్ వేసిన తాళాలను సమగ్రంగా పరిశీలించారు. గోదాంల వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, పర్యవేక్షణ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసం గా ప్రారంభమైన కేరళ అర్బన్ కాన్ క్లేవ్- 2025 సదస్సు

### కేరళ రాష్ట్ర మంత్రులతో కలిసి పాల్గొన్న నగర మేయర్




వరంగల్ టౌన్, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ సూర్య: కేరళ అర్బన్ పాలసీ 2025–50 లో భాగం గా 'ఆకాంక్షించే నగరాలు, అభివృద్ధి చెందుతున్న సమాజాలు' అనే అంశంపై కేరళ రాష్ట్రం తొలి సారి అర్బన్ కాన్ క్లేవ్ –2025 పేరు తో ఏర్పాటు చేసిన సదస్సు శుక్రవారం కొచ్చి లోని బోల్గట్టిలోని గ్రాండ్ హయత్ లో అట్టహాసం గా ప్రారంభమైంది. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సమావేశం లో కేరళ రాష్ట్ర పరిశ్రమలు న్యాయశాఖ మంత్రి రాజీవ్, కేరళ స్థానిక సుపరిపాలన సంస్థలు, ఎక్సైజ్ శాఖ మంత్రి రాజేష్, కేరళ ఆర్థిక శాఖ మంత్రి కే. ఎన్.బాలగోపాల్ లతో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు. సదస్సు రెండవ రోజు శనివారం నాడు నిర్వహించే కార్యక్రమం లో మేయర్ నగరం లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించనున్నారు.



# బియ్యం నిల్వ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ సూర్య: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ఏనుమాముల లో ఉన్న బియ్యం నిల్వ కేంద్రాన్ని తనిఖీ చేశారు. తనిఖీలో కేంద్రంలో నిల్వ ఉన్న బియ్యం నాణ్యత, నిల్వ విధానం, భద్రతా ఏర్పాట్లు మరియు రికార్డు నిర్వహణను పరిశీలించారు.ముక్కిన బియ్యం, విద్యార్థులకు సరఫరా చేసే మధ్యాహ్న భోజన పథకం బియ్యం ఒకే





ప్రాంతంలో ఉండడాన్ని గమనించిన కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ పౌరసరఫరాల డిఎం, ఎం ఎల్ ఎస్ పాయింట్ ఇంచార్జి కు శ్రీముఖాలు జారీ చేయాలని అదనపు కలెక్టర్ ను ఆదేశించారు.తనిఖీల్లో పట్టుబడ్డ బియ్యాన్ని వెంటనే వేలం వేయుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, తహసీల్దార్ ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు

# కలగానే ఒడేడు గర్మిళ్లపల్లి మానేరు వాగు బ్రిడ్జి

### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్



టేకుమట్ల సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య: పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామాల మధ్య ప్రవహిస్తున్న మానేరు వాగు పై నిర్మిస్తున్న వంతెన( బ్రిడ్జి ) కలగానే మిగిలిపోయిందని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఇసుక రవాణా కోసం మానేరు వాగులోకి వెళ్లిన తొమ్మిది ట్రాక్టర్లు ఒక్కసారిగా ప్రవహించిన వరదలో కూలీలు, ట్రాక్టర్లు చిక్కుకున్నాయని విషయం తెలుసుకున్న సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ మానేరు వాగును సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం కోసం శంకుస్థాపనలు చేసి దశాబ్దాలు గడుస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న సందన కొనసాగుతున్నాయని, ప్రతి వర్షాకాలం అటు పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలు మానేరు దాటే కార్యక్రమంలో ప్రాణాలు అరచేతులో పెట్టుకుని ప్రయాణిస్తున్నారని, అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2016లో 49 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో



పనులకు శంకుస్థాపనలు చేశారని, సంబంధిత కాంట్రాక్టర్ల, పాలకుల నిర్లక్ష్యం వల్ల పనులు మధ్యలోనే ఆగిపోయాయని ఆయన అన్నారు. ఇప్పటికైనా మానేరు వాగు బ్రిడ్జి నిర్మాణం కోసం ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవ చూపి వంతెన నిర్మాణ పనులకు సరిపడే బడ్జెట్ కేటాయించడం కృషి చేస్తూ, రెండు జిల్లాల చిరకాల వాంఛ అయిన బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తిచేసి ప్రజలకు ప్రయాణ సౌకర్యం కల్పించడం కోసం కృషి చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ కోరారు. ఆయన వెంట నిమ్మల రాజు తదితరులు ఉన్నారు.

# విద్యారంగంపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ల్యాబ్ ల ఏర్పాటు**

**పది పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి**

**కాస్మొటిక్, డైట్ చార్జీలు పెంపు నాణ్యమైన విద్య, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం**

**మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి**

**రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**భూపాలపల్లి జిల్లా మహాముత్తారంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు**



మొదటి పేజీ తరువాయి..

శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విద్యకు పెద్ద పీట వేస్తూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు ద్వారా అన్ని పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. నాణ్యమైన విద్యాబోధనకు డీఎస్సీ నిర్వహించిటీచర్ల నియామకం చేపట్టామ ని,10 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామని తెలిపారు. విద్యార్థులకుకాస్మొటిక్, డైట్ చార్జీలు పెంచి నాణ్యమైన విద్య, భోజనం అందిస్తున్నామని విద్యార్థులు బాగా చదివి తమ కాళ్ళపై తాము నిలబడాలన్నదే ప్రభుత్వ






సంకల్పమని అన్నారు. నా కుటుంబానికి ఆర్థికంగా ఇబ్బంది లేకపోవడం వల్ల నేను ఆంగ్లమాధ్యమంలో చదివానని, నాలాగే విద్యార్థులు ఇంగ్లీష్ లో చదవాలని, బాలికా విద్యకు ఇబ్బంది కలగకూడదని విద్యార్థులు ఒక ప్లాన్ ప్రకారం ప్రతి రోజు ఏదో ఒక పుస్తకం ఖచ్చితంగా చదవాలని, చదివిన చదువు తప్పక ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగ పడుతుందన్నారు.గ్రామంలో ఒక్కరు చదువుకున్నా వారు మాత్రమే కాకుండా మొత్తం గ్రామమే



బాగుపడుతుందని తెలిపారు.10 వతరగతి పరీక్షలలో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. కెజిబివిలో 10 వతరగతి విద్యార్థులకు టి ఫైబర్ ద్వారా ఏ.ఐ ల్యాబ్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు.విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు చక్కగా చదువుకుని గొప్ప స్థాయికి ఎదిగి మన గ్రామానికి, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

### నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనాల నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం మహా ముత్తారం మండలం బోర్లగూడెంలో 20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ, 12 లక్షలతో నిర్మించనున్న అంగన్ వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మారు మూల ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, ఉపాధిహామీ పథకం రాష్ట్ర సభ్యులు రమేష్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజా బాపు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిర్మల సమ్మయ్య, పి ఆర్ ఈఈ వెంకటేశ్వర్లుమార్కెట్ కమిటీ చైర్మన్ పంతగాని తిర్మల సమ్మయ్య, డీఈఓ రాజేందర్,, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ శ్రీనివాసరావుకెజిబివి ఎస్ ఓ పుష్పవతి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కొనసాగుతున్న యూరియా పంపిణీ

**యూరియా పంపిణీ ప్రక్రియ, కేజీవీబీ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

గార్ల సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ ( సూర్య ): జిల్లాలో కొనసాగుతున్న యూరియా పంపిణీ సరఫరా కార్యక్రమాన్ని ప్రతి ఒక్క అధికారి అంకితభావంతో పనిచేస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ప్రణాళిక ప్రకారం యూరియా సరఫరా చేస్తూ వచ్చే యూరియా కు సంబంధించి ముందస్తు సమాచారం ఇస్తూ పూర్తిస్థాయిలో జిల్లా యంత్రాంగం నిమగ్నమై ఉన్నారని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.శుక్రవారం గార్ల ప్రాథమిక సహకార సొసైటీ (222) ముల్కనూరు (222) బస్తాల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. రైతులకు యూరియా పంపిణీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం నుండి వచ్చే యూరియాను పోలీస్ వ్యవసాయ సహకార అన్ని విభాగాల సిబ్బందితో కలిసి పారదర్శకంగా వేగంగా సరఫరా చేయడం జరుగుతుందని





రైతులు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు పడవద్దని ఆయన సూచించారు.గార్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేసి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను వారిని అడిగితెలుసుకున్నారుసీజనల్ వ్యాధులు వస్తున్న నేపథ్యంలో సబ్ సెంటర్ పరిధిలో సిద్ధంగా ఉండాలని సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని మాత శిశు మరణాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్ సిబ్బంది హాజరు వివరాల రిజిస్టర్ లను తనిఖీ చేశారు.హాస్పిటల్స్ పరిసరాలను ఎప్పటికప్పుడు సానిటేషన్ నిర్వహిస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. స్థానికకేజీబీవీనీ సందర్శించి తరగతి గదులను పరిసరాలను, కిచెన్ షెడ్,



డైనింగ్ హాల్, టాయిలెట్స్, లను పరిశీలించారు, పిల్లలకు అందించే డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని, సబ్జెక్టుల వారిగా విద్యాబోధనను అందించి ఉత్తమ విద్యార్థిని, విద్యార్థులుగా తీర్చిదిద్దాలని, షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలపరిసరాలను ఎప్పటికప్పుడు సానిటేషన్ నిర్వహిస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ప్రత్యేక అధికారులు డిపిఓ హరిప్రసాద్ నరసింహ మూర్తి తహసీల్దార్ శారద ఎంపీడీఓ మంగమ్మ వ్యవసాయ శాఖ అధికారి రామారావు తదితరులు ఉన్నారు.



# కోతుల బారి నుండి ప్రజలను రక్షించాలి

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పసర గ్రామంలో భారీ ర్యాలీ

### సీపీఎం జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ

గోవిందరావుపేట, సెప్టెంబర్ 12 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని పసర గ్రామంలో రోజు రోజుకి కోతుల సమస్య తీవ్రమవుతుందని వాటి వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పస్రా సెంటర్ లో బారి ర్యాలీ తీసి గ్రామ పంచాయతీ, ఫారెస్ట్ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ మాట్లాడుతూ గ్రామంలో విచ్చల విడిగా కోతులు వీరంగం సృష్టిస్తున్నాయని పగలు, రాత్రి తేడా లేకుండా ఇళ్లలోకి జొరబడుతున్నాయని అందువల్ల ప్రజలు నిత్యం భయంతో ఉంటున్నారని ఆయన అన్నారు. పసిపిల్లల నుండి వృద్ధుల వరకు ఆడ, మగా తేడా లేకుండా అందరూ కోతుల దాడికి గురవుతుండటం కోతుల యొక్క ప్రమాద తీవ్రతను తెలుజేస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వం, గ్రామపంచాయితీ మరియు ఫారెస్ట్ డిపార్టుమెంటు ను సమన్వయ పరిచి కోతుల బెడద నుండి ప్రజలను కాపడాలని ఆయన సూచించారు. రైతులు కూడా కోతుల వలన అనేక కష్టాలు పడుతూ వాటి నుండి పంటలను కాపాడుకోవడానికి పొద్దాంతా చేలల్లో కాపలా





ఉంటున్నారు, దీనివలన రైతులు ఇతరపనులు చేసుకోవడానికి వీలులేకుండా ఉందని అందువల్ల రైతులు చాలా పనులకు దూరం కావలసి ఉండటం బాధాకరం అని ఆయన వాపోయారు. ప్రస్తుతం కోతులకు మనుషులకు మధ్య సంఘర్షణ మొదలైందని ఈ తరుణంలో కోతుల నుండి తనను తాను కాపాడుకోవడానికి ప్రజలు ఆత్మరక్షణ ధోరణికి పాల్పడటం కొంత దురుదృష్ట కరమే అయినా అది ప్రజలకు ఆ అవసరాన్ని సృష్టించ్చిందని ఆయన అన్నారు. ఇకనైనా ఈ ప్రభుత్వం ప్రజల బాధలను అర్ధం చేసుకుని, కోతుల సమస్య తీవ్రతను గుర్తించి కోతుల నుండి ప్రజలను కాపాడటానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని లేనియెడల సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మరిన్ని పోరాటలు ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పొడిళ్ల చిట్టిబాబు, గొందిరాజేష్, తీగల ఆగిరెడ్డి, కడారి నాగరాజు, అంబాలా మురళి,పురుషోత్తం రెడ్డి. సప్పిడి ఆదిరెడ్డి బుర్రశ్రీను, జిట్టబోయిన రమేష్, పల్లపు రాజు, సూర్యనారాయణ గొర్ల శ్రీను , కందుల రాజేశ్వరి, శ్రీరామోజు సువర్ణ, ఎర్ర ధనమ్మ పాయం శారద సులోచన మంచాల కవిత, పిట్టల అరుణ్, జీవన్, లక్సమనరావు సిరాజ్, వజ్రమ్మ, ఐలయ్య, రాములమ్మ, బ్రహ్మాచారి, అచ్చమ్మ, ముత్తమ్మతో పాటు మరియు 350 మంది ఇందులో పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

### ఊరట్టం పీజీ హెచ్ఎం కల్తీ శ్రీనివాస్

తాడ్వాయి సెప్టెంబర్ 12మేజర్ న్యూస్ సూర్య : క్రీడలు శారీరక దృఢత్వం తో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి అని ఊరట్టం ఆశ్రమ హై స్కూల్ పీజీ హెచ్ఎం కల్తీ శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం తాడ్వాయి మండలంలోని ఊరట్టం హస్కూల్ లో మండల స్థాయి క్రీడలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కల్తీ శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని,క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను సహజమని క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మేడారం బాలికల ఆశ్రమం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిబాబా,స్పోర్ట్స్ ఆఫీసర్ యాలం ఆదినారాయణ,పీడీ ఆదినారాయణ,మైపతి సంతోష్, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు కోటే నర్సయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్‌టి ఉద్యోగాలు ఆదివాసీల తోనే భర్తీ చెయ్యాలి

### తుడుందెబ్బ మండల అధ్యక్షులు మోకాళ్ళ వెంకటేష్



తాడ్వాయి సెప్టెంబర్ 12మేజర్ న్యూస్ సూర్య: సిఆర్‌టి ఉద్యోగాలలో ఆదివాసీలను నియమించాలని తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు మోకాళ్ళ వెంకటేష్ అన్నారు. శుక్రవారం మేడారంలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలో ఏర్పాటు చేయబోయే సి ఆర్ టి ఉద్యోగాలు ఆదివాసీల తో ఏర్పాటు చెయ్యాలని ఎంతోమంది ఆదివాసి నిరుద్యోగుకు ఉద్యోగాలు రాకుండా జనరల్ నోటిఫికేషన్ ఇచ్చారు. గత నోటిఫికేషన్ అప్లైచేసిన వారు మళ్లీ చేయాలని అంటున్నారు. ఆదివాసీ నిరుద్యోగులను మోసం చేస్తున్నారు.నిరుద్యోగులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని త్వరలో ఆదివాసీ నిరుద్యోగలతో ఐటీడీఏ ముట్టడి చేస్తాం అని ఆయన అన్నారు.

## సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి వేడుకలు



చిట్యాల, సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్: జాతీయ నాయకులు సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి చిత్ర పటానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతల రజనీకాంత్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ సీతారాం ఏచూరి భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజలను విముక్తి కోసం కూడు లేని వారి కోసం పోరాడారని అన్నారు. దోపిడికి వ్యతిరేకంగా పెట్టుబడు దారులకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించినటు వంటి వ్యక్తి అని కొనియాడారు. సీతారాం ఏచూరి. ఆశయ సాధన కోసం సమర సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కన్వీనర్ భూక్య నవీన్, కొమురయ్య, సారయ్య, కల్పన, రాజ్ కుమార్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పును ప్రభుత్వం అమలు చేయాలి




జెడిమల్లంపల్లి సెప్టెంబర్ 12 (సూర్య న్యూస్): గ్రూపు 1 పరీక్షలకు సంబంధించి హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మల్లంపల్లి మండలయూత్ ప్రెసిడెంట్ మొర్రిరాజుయాదవ్ కోరడంజరిగింది హైకోర్టు తీర్పును ఈప్రభుత్వం గౌరవిస్తూ గ్రూప్1పరీక్షలు రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని కోరడంజరిగింది టీజీపీఎస్సీ నిర్లక్ష్యం వల్లే గ్రూప్ 1 అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగింది ఈపరీక్షల అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి తప్పు చేసిన అధికారులను చట్టపరమైన చర్యలు తీసుకోకుండా ప్రశ్నిస్తున్న విద్యార్థులపై నిరుద్యోగులపై అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం దీనికి టీజీపీఎస్సీ చైర్మన్ సభ్యులు నైతిక బాధ్యత వహించాలని తప్పు చేసిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరడంజరిగింది తక్షణమే పరీక్షను రద్దుచేస్తూ కొత్త నోటిఫికేషన్ ఇవ్వాలని కోరడం జరిగింది లేనియెడల గ్రూప్ వన్ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు బి ఆర్ఎస్ విద్యార్థి విభాగం మరియు యువజన విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ చీదర సంతోష్ యువజన విభాగం జిల్లాయువజన విభాగం అధికార ప్రతినిధి రేణిగుంట సురేష్ జిల్లా యూత్ నాయకులు చోటు మొహమ్మద్ రాజ్ కుమార్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




## గిరిజన సంక్షేమ శాఖ

## డైలీ వేజ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలి

### కలెక్టర్ సర్క్యులర్ ప్రకారం జీతాలు చెల్లించాలి

### డైలివేజ్ వర్కర్స్ యూనియన్స్

### జేఏసీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె ప్రారంభం

వెంకటాపురంనూగూరు సెప్టెంబర్ 12 సూర్య మేజర్ న్యూస్ : గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని, జీతాలు తగ్గిస్తూ ఇచ్చిన జీవో నెంబర్ 64ను వెంటనే రద్దు చేయాలని, పాత పద్ధతిలోనే కలెక్టర్ సర్క్యులర్ ప్రకారం వేతనాలు చెల్లించాలని, ఆరు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్స్ రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు వెంకటాపురం మండలం లో లక్ష్మీ నగరం, చిరుతపల్లి, , హాస్టల్ ముందు నిరవధిక సమ్మె సిపిఎం మండల కార్యదర్శి గ్యానం వాసు ప్రారంభించి మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అయినా వేతనాలు పెంచుతుందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వేతనాలు తగ్గించే విధంగా నిర్ణయాలు చేసి గిరిజన కార్మికులకు అన్యాయం చేస్తుందని అన్నారు. గత 30 సంవత్సరాలుగా లేని ఆంక్షలు ఇప్పుడు ఆర్థిక శాఖ పేరుతో ప్రభుత్వం వేతనాలు తగ్గింపుకు ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. తక్షణమే పెండింగ్లో ఉన్న ఆరు నెలల వేతనాలను జిల్లా కలెక్టర్ గెజిట్ ఆధారంగా చెల్లించే విధంగా ట్రెజరీలకు మార్గదర్శకాలను విడుదల చేయాలని అన్నారు. మరణించిన డైలీ వేజ్ వర్కర్ల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు డైలీ వేజ్ వర్కర్ పోస్టు ఇవ్వాలని 10 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం మరియు ఐదు లక్షల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ , అంత్యక్రియలు ఖర్చు 50000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారాంతపు సెలవులు, రెండు జతల యూనిఫామ్ బట్టలతోపాటు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభావతి, ముత్తమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.

# యూరియా కోసం రైతులు గోస పడుతుంటే పట్టించుకోని సీఎం

### మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు
### వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై రైతుల ధర్నా
### మద్దతు తెలిపిన ఎర్రబెల్లి... అరెస్టు చేసిన పోలీసులు



రాయపర్తి సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య : రైతులు రోడ్డెక్కి తిండి తిప్పలు మాని తమ పంటలను కాపాడుకోవడానికి యూరియా కోసం రైతులు పడుతున్న గోస లను సిఎం రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదని మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దుయ్యబెట్టారు .శుక్రవారం మండల కేంద్రంలోని వరంగల్ - ఖమ్మం జాతీయ రహదారిపై యూరియా కోసం రైతులు చేస్తున్న ధర్నా లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని రైతులకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ యూరియా పంపిణి విషయంలో బీజేపీ, కాంగ్రెస్ లు డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు సరిపడా యూరియా ను గోదాములలో నిలువ చేయలేక ఈ ప్రభుత్వం ఫెయిల్ అయిందని అన్నారు.సిఎం రేవంత్ రెడ్డి 420 దొంగ హామీలతో ప్రభుత్వంలోకి వచ్చి రైతులను అరిగోస



పెడుతున్నాడని ఆరోపించారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి రైతన్నలకు మేలు చేసే దిశగా యూరియా అందించాలని డిమాండ్ చేశారు.మాజి సిఎం కేసిఆర్ రైతు పక్షాన ఒక విజన్ ఉన్న గొప్ప నాయకుడు అన్నారు.కేసీఆర్ రైతులకు ముందస్తు ఆలోచన సరళితో సరిపడా ఎరువులను 6 నెలల ముందే గోదాములలో నిలువ చేసే వారని అన్నారు. రోడ్ ఎక్కిన రైతన్నలకు సరిపడ యూరియా ను ప్రభుత్వం వెంటనే అందించాలని కోరారు.రైతులకు సరిపడ యూరియా అందించే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదనీ అన్నారు.అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముందు ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులతో ఇంటిని ముట్టడించి ధర్నా చేయడానికైన వెనకాడబోమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ధర్నా తో రహదారికి ఇరువైపులా రెండు కిలోమీటర్ల వరకు వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు దీంతో ఎస్సై రాజేందర్ తన సిబ్బందితో వచ్చి ధర్నాలో కూర్చున్న ఎర్రబెల్లిని అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారుఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, మాజీ ఎంపీపీ జీనుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, అధికార ప్రతినిధి తాళ్లపల్లి సంతోష్ గౌడ్ సాయి గౌడ్ గుమ్మడి రాజు శ్రీను, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వేములపల్లి పెద్ద ముప్పారం బస్సును రద్దు చేయడం ఏంటి?




### రెండు గ్రామాల విద్యార్థులు బస్సు లేక పడుతున్న ఇక్కట్లు
### డిఎం తీరుపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు
### ఆర్ ఎం ఓ వెంటనే స్పందించాలని వినతి

తొర్రూర్ సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ డిఎం తీరు చూస్తుంటే అంతా నా ఇష్టం అన్న చందంగా ఉందని దంతాలపల్లి మండలం వేములపల్లి పెద్ద ముప్పారం గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గత కొంతకాలంగా ఈ రెండు గ్రామాలకు బస్సు సౌకర్యం ఉందని దానిని డిఎం తన ఇష్టానుసారంగా రద్దుచేసి హైదరాబాద్ రూట్లలో నడుపుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఈమె తీరుమూలంగా ఆ గ్రామాల నుండి దంతాలపల్లి తొర్రూరు నిత్యం పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నామని, స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు పేద ప్రజల యొక్క సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముందుకు పోతూ ఫ్రీ బస్ సౌకర్యాన్ని కల్పించి, తెలంగాణ మహిళా కు ఈ పథకాన్ని



అమలు చేస్తుంటే, ప్రభుత్వ ఆకాంక్షకు అనుగుణంగా పనిచేయాల్సిన డిఎం ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడిచే విధంగా పనిచేస్తూ గ్రామీణ ప్రజలు ఇబ్బంది పడే విధంగా గత ఏండ్ల కొద్దిగా నడిచిన బస్సులను గ్రామానికి రాకుండా రద్దు చేయడంతో కిలోమీటర్ల కొద్దిగా నడిచి మెయిన్ రహదారికి వచ్చి ఆటోలలో ప్రయాణించవలసిన దుస్థితి ఆ గ్రామాల ప్రజలకు నెలకొంది. కావున ఆర్టీసీ ఆర్ఎంఒ ఈ అంశంపై స్పందించి తొర్రూర్ డిఎం తీరుపై తగు చర్యలు తీసుకొని, వేములపల్లి పెద్ద ముప్పారం గ్రామాలకు ఆర్టీసీ బస్సును తిరిగి పునరుద్ధరించాలని స్థానిక ప్రజలు కోరుకున్నారు.



## ఈనెల 14న ఎన్డీఏ,సిడిఎస్ పరీక్ష



హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 14వ తేదీన నిర్వహించనున్న నేషనల్ డిఫెన్స్ అకాడమీ( ఎన్డీఏ ), కంబైన్డ్ డిఫెన్స్ అకాడమీ సర్వీసెస్( సీడీఎస్) పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ అన్నారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలో ఏర్పాటు చేసిన పలు పరీక్షా కేంద్రాలలో ఎన్డీఏ, సీడీఎస్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో హనుమకొండ ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సిడిఎస్ పరీక్ష, వడ్డేపల్లి లోని ప్రభుత్వ పింగిలి మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్డీఏ పరీక్ష జరుగుతుందని తెలిపారు. అందుకు తగిన ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. 14వ తేదీన ఉదయం 10 నుండి 12:30 వరకు ఎన్డీఏ మొదటి సెషన్ పరీక్ష, మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 4:30 గంటల వరకు రెండో సెషన్ పరీక్ష జరుగుతుందన్నారు. అదేవిధంగా అదే రోజున సిడిఎస్ పరీక్ష ఉదయం 9 నుండి 11:00 గంటల వరకు మొదటి సెషన్ పరీక్ష, రెండో సెషన్ పరీక్ష మధ్యాహ్నం 12:30 నుండి 2:30 వరకు జరుగుతుందని, మూడో సెషన్ పరీక్ష సాయంత్రం 4:00 నుండి 6 గంటల వరకు జరుగుతుందన్నారు. సిడిఎస్ పరీక్ష కు 207 మంది, ఎన్డీఏ పరీక్షకు 410 రాయనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులు కు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద, వాటి పరిసరాల చుట్టూ 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాలలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలని, విద్యుత్తు శాఖ అధికారులు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని సూచించారు. ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. సమావేశంలో హనుమకొండ ఏసీపీ నరసింహారావు, టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్, డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, పోస్టల్ శాఖ అధికారి శ్రీనివాస్, పింగిలి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రమౌళి, పరీక్షా కేంద్రాల సూపర్వైజర్లు, రూట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## వాగులో చిక్కుకున్న వ్యక్తిని కాపాడిన ఎల్కతుర్తి పోలీసులు



హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ సూర్య: ఎల్కతుర్తి మండలం గోపాలపురం గ్రామానికి చెందిన రామయ్య అనే వ్యక్తి జీలగుల గ్రామ వాగులో చిక్కుకున్నట్లు శుక్రవారం తెల్లవారుజామున 3.30 గంటలకు డయల్ 100 కు సమాచారం వచ్చింది. అప్రమత్తమైన ఎల్కతుర్తి ఎస్.ఐ ప్రవీణ్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని తాళ్ళ సహాయం తో వాగులో చిక్కుకున్న వ్యక్తిని క్షేమంగా బయటకి తీసుక వచ్చారని ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ పులి రమేష్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల, కళాశాల అభివృద్ధికి కృషి చేస్తా



హసన్ పర్తి, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ సూర్య: హసన్ పర్తి లోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు, ఇతర అభివృద్ధి పనులను ఐపీఎస్ అధికారి చెన్నూరి రూపేష్ సహకారంతో విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం ఆనందంగా ఉందని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాఠశాల పూర్వ విద్యార్థి, ఐపీఎస్ అధికారి చెన్నూరి రూపేష్ సహకారంతో మహర్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా వివిధ సంస్థల భాగస్వామ్యంతో రూ. 42 లక్షల వ్యయంతో గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్, ఆడిటోరియం ఏర్పాటు చేయగా వీటిని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, పాఠశాల పూర్వ విద్యార్థి, ఐపీఎస్ అధికారి చెన్నూరి రూపేష్, దాతలు హాజరై ప్రారంభించారు.



**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**హసన్ పర్తి ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలలో దాతల సహకారంతో నిర్మించిన కంప్యూటర్ ల్యాబ్, ఆడిటోరియం, లైబ్రరీని ప్రారంభించిన ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, ఈగల్ ఎస్పీ చెన్నూరి రూపేష్**



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు మాట్లాడుతూ ఇదే ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఐపీఎస్ సాధించి, తాను చదువుకున్న పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వసతుల కల్పనకు, అభివృద్ధికి కృషి చేస్తున్న చెన్నూరి రూపేష్ కు అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాల తో పాటు జూనియర్ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం, రీడింగ్ రూమ్, కిచెన్, ఆడిటోరియంను దాతల సహకారంతో విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. కళాశాలలో నిర్మించిన ఆడిటోరియంలో ఫర్నిచర్ ను సొంత నిధులతో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల, కళాశాలలకు ఉపయోగపడే విధంగా క్రీడా మైదానం అభివృద్ధికి నిధులను కేటాయిస్తానని పేర్కొన్నారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ చదువుకుంటేనే జీవితాలు మెరుగుపడతాయని ఉన్నారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరూ కూడా ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే చదివిన వారేనని పేర్కొన్నారు. విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ విద్య అనేది ఎంతో కీలకమని, క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. భావి జీవితానికి పునాది ఇంటర్మీడియట్ విద్య దోహదపడుతుందని పేర్కొన్నారు. తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు ఐపీఎస్ అధికారి చెన్నూరి రూపేష్, మహర్షి



ఫౌండేషన్ సత్యనారాయణ, అరుణ, ఉదయ్ ఎంతో కృషి చేశారని, వారి కృషి ప్రశంసనీయమని అన్నారు. తాము ఎదగడానికి ఉపయోగపడిన పాఠశాలకు, సమాజానికి తమ వంతు సహాయాన్ని అందిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. సమాజం మనకు ఎంతో ఇస్తుందని, మనం సమాజానికి తిరిగి సేవలను అందించాలన్నారు. విద్యార్థులు ప్రపంచంలో జరుగుతున్న వర్తమాన అంశాలను తెలుసుకోవాలని సూచించారు. సమాజానికి మనకు వీలైనంత సహాయాన్ని అందజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి పైన ఎంతో ఖర్చు చేస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యా సదుపాయాన్ని తప్పనిసరిగా విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్, ఆడిటోరియం, లైబ్రరీ, ఇతర వసతుల కల్పనకు దాతల సహకారం మరువలేనిదని అన్నారు. పాఠశాలలు కళాశాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల, కళాశాలలో కల్పించిన సదుపాయాలను వినియోగించుకుని జీవితంలో ఎదగాలన్నారు. కల్పించిన సదుపాయాలను కాపాడుకో వాల్సిన బాధ్యత విద్యార్థుల పైనే ఉందన్నారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన పలువురు విద్యార్థులకు రూ. 60వేల నగదు ప్రోత్సాహకాన్ని స్వాన్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ సత్యనారాయణ, డైరెక్టర్ అరుణ అందజేశారు. పాఠశాల, కళాశాలలో వసతులు, అభివృద్ధికి సహకారం అందించిన దాతలు సత్యనారాయణ, అరుణ, బ్లోచీవ్ టెక్నాలజీ సీఈవో ఉదయ్, ఇతర దాతలను ఘనంగా శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను బహూకరించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, డీఐఈవో గోపాల్, ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సుమాదేవి, విజయలక్ష్మి, మహర్షి ఫౌండేషన్ చైర్మన్ చెన్నూరు రవి, తిరుపతి, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ టౌన్, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ సూర్య : వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎంల)ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శుక్రవారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చిన ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు.ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ





కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. అదేవిధంగా హైకోర్టు ఉత్తర్వుల ననుసరించి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పార్లమెంట్ ఎన్నికలలో వినియోగించిన ఈవీఎంలను భద్రపర్చిన గోదాం ను కూడా పరిశీలించి, జిల్లా వేర్ హౌజ్ కు తరలించారు. తనిఖీలో ఆర్డీఓ లు సత్యపాల్ రెడ్డి, రమాదేవి, తహసీల్దార్ ఇక్బాల్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బి ఎస్ పి నుండి అనిల్, టిడిపి నుండి శ్యామ్, ఏ ఐ ఎం ఐ ఎం నుండి ఫైజోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.




## భూ నిర్వాసితులతో కలెక్టర్ సమావేశం

వరంగల్ సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య)జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం మామునూర్ ఎయిర్పోర్ట్ నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన గాడిపెల్లిగ్రామ భూనిర్వస్థితులతో ఏర్పాటు చేసిన ఆర్ఎన్ఆర్ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ,అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి పాల్గొన్నారు.ఈ ఆర్ ఎన్ ఆర్ సమీక్షలో లో ఇండ్లు కోల్పోయినా 12 మంది భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించే తీరుపై సమీక్ష నిర్వహించదమైనది.ఈ సమీక్షలో ఇండ్లు కోల్పోయినా వారి సందేహాలను నివృత్తి చేసేందుకు ఈ సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు.ఆర్ ఎన్ ఆర్ సమీక్షలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి,ఖిలావరంగల్ తహసిల్దార్ శ్రీకాంత్, కలెక్టరేట్ ఏవో విశ్వప్రసాద్ సంబంధిత సిబ్బంది,భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

# కోతుల సమస్యను పరిష్కరించాలి: సిపిఎం



వెంకటాపురంనూగూరు సెప్టెంబర్ 12 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని కోతుల సమస్యను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం నాడు సిపిఎం బృందం ఫారెస్ట్ కార్యాలయంలో ఫారెస్ట్ సిబ్బందికి మెమోరాండం అందజేశారు ఈ సందర్భంగా గ్యానం వాసు మాట్లాడుతూ మండల కేంద్రంలో కోతుల సమస్యతో గడిచిన మూడు సంవత్సరాల నుండి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం, ఫారెస్ట్ అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు ఎటువంటి చొరవ చూపలేదని ఆరోపించారు ఉదయం 5 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు ప్రతి ఇల్లు కోతుల సమస్యతో బాధపడుతున్నారని ఇంట్లో నిత్య అవసర వస్తువులకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు సుదూర ప్రాంతాల నుండి కోతులను తీసుకొచ్చి మండల కేంద్రంలోని గ్రామ శివారు లలో వదిలి వేయడం ద్వారా వందలాది కోతులు ఊర్లో స్వైర విహారం చేస్తున్నాయని ఇళ్లల్లోకి చొరబడి ఇంట్లో ఉన్న సామాన్లని ధ్వంసం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ప్రజలు, రైతులు పెరట్లో కూరగాయలను పెంచుకుంటే కోతులు వాటిని ధ్వంసం చేస్తున్నాయని, కోతుల వలన ఆరోగ్యకరమైన ఆకుకూరలు కూరగాయలు లభించే పరిస్థితి లేదని అన్నారు చిన్న మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు కాబట్టి ప్రజలందరూ కోతుల సమస్యలు పరిష్కరించేంతవరకు ఐక్యమై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు కోతుల సమస్యపై సిపిఎం పార్టీ దశల వారి పోరాటాలు నిర్వహిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు కట్ల నరసింహాచారి కోగిల మాణిక్యం నాగేశ్వరరావు కురసం మల్లయ్య మీడియం నగేష్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు





# విద్యార్థులు చదువుతో పాటు క్రీడలో రాణించాలి



## ఎంఈఓ కోడెపాక రఘుపతి

చిట్యాల, సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్: పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు .మండల స్థాయి ఎస్ టి ఫ్ క్రీడలను మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి జిల్లా ఎజిఎఫ్ సెక్రటరీ లావుడియ జయపాల్, జిల్లా డి వైస్ ఓ చిర్ర రఘు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ రఘుపతి మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే లక్ష్యాలను అందుకుంటారని చెప్పారు.అండర్ 14 అండర్ 17 విభాగాలలో మండలంలోని పాఠశాలల నుండి కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ క్రీడలలో 450 మంది బాల బాలికలు క్రీడోత్సవాలలో పాల్గొన్నారని, మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులను జోనల్ స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానో పాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి, ఫిజికల్ డైరెక్టర్లు సూదం సాంబమూర్తి, బండి ప్రసాద్, నూకల లింగయ్య, గాజర్ల



శ్రీనివాస్, స్వరూపా రాణి, ఉమ, వెన్నెల, శారద, అశోక్, చెట్టి భాస్కర్, నరేష్, సంఘ రఘుపతి, సి అర్ పి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమయం దాటిపోతుంది చేప పిల్లలను అందించండి

## ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్



గణపురం రూరల్ సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య: సమ యం దాటిపోతుందని ప్రభు త్వం వెంటనే స్పందించి చేప పిల్లల సీడ్ ను అందించాలని. ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూరాష్ట్రం అంత టా చెరువులు కుంటలు రిజర్వాయిర్ ప్రాజెక్ట్ లు నిండు కుండలా మత్తళ్ళు పడుతున్నా యని ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ చేప పిల్లలు రాక చేపల వృత్తే జీవనధారంగా కొన్ని లక్షల మంది మత్స్య కారులు ప్రభుత్వం వైపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలముందు ఇచ్చిన హామీలను నమ్మి ప్రతి మత్స్య కుటుంబం కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మా బ్రతుకులు మారుతాయని మద్దతు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ గెలుపులో భాగస్వామ్యం అయ్యారని అన్నారు.కానీ గత సంవత్సరం అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కై నాసి రకం చేప పిల్లలు పోయడంతో పాటు కేటాయించిన చేప పిల్లలు పోయక దొంగ లెక్కలు చూపి మత్స్యకారులను దగాచేసారని ఈ సంవత్సరం జులై మాసం లొ పొసే సబ్సిడీ పిల్లలు సెప్టెంబర్ మాసం వచ్చినప్పటికి ప్రభుత్వం ఇవ్వకపోవడం మత్స్యకారులు ప్రభుత్వం పై కన్నెర్ర చేయడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ ఈ సందర్భంగా అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జీవనధారం కోల్పోయిన మత్స్య కారులకు భృతి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# టైగర్ ఆర్ కృష్ణ అన్న గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరపాలి

## జాతీయ బీసీ సంక్షేమ సంఘములు

## జిల్లా యూత్ అధ్యక్షులుతోటకూరి శ్రీకాంత్ గౌడ్



సెప్టెంబర్ 12(సూర్య మేజర్ న్యూస్): బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి 5 దశా బ్దా లుగా ఉద్యమాలు చేస్తున్న మన ప్రజ నాయకుడు,సంక్షేమ హాస్టళ్లకు ఆద్యు డు, విద్యార్థుల స్కాలర్షిప్ మరియు రియంబర్స్ మెంట్ కు కృషి చేసిన మహనీ యుడు. అనునిత్యం బీసీల అభివృద్ధికి,నిరుద్యోగ, మరియు విద్యార్థుల సమస్యల కోసం పోరాడే ఉద్యమ సూర్యుడు రాజ్యసభ సభ్యుడు కృష్ణమ్మ గారి జన్మదిన వేడుకలు 13.9.2025 .11ర్రుఝ , విద్యానగర్, బీసీ భవన్లో నిర్వహించబడును. ములుగు జిల్లా నుండి అధిక సంఖ్యలో తరలిరావాలని శ్రీకాంత్ గౌడ్ కోరారు.

# ఓపెన్ స్కూల్ ప్రవేశాలను సద్వినియోగం చేసుకోండి

## చదువు మానేసిన వారికి ఓపెన్ స్కూల్ వరం ఇంచార్జీ ఎంపీడీఓ రాంమూర్తి

మల్హార్, సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య : చదువు మానేసిన వారికి ఓపెన్ స్కూల్ ఓ వరం లాంటిదని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా 2025-26 కు సంబంధించిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలు ప్రారంభమయ్యాయని మల్హార్ మండల ఇంచార్జి ఎంపిడిఓ రాంమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చదువు ఆగిపోయినవారు మళ్లీ మొదలు పెట్టాలని ఆశపడుతున్న వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా విద్యా సంవత్సరం 2025-26కు సంబంధించిన 10వ తరగతి,ఇంటర్మీడియట్ ప్రవేశాలు ప్రారంభమయ్యాయని పదవ తరగతి చదవడానికి 31 ఆగస్టు 2025 నాటికి 14 సంవత్సరాలు పూర్తి చేసినవారు. ఇంటర్మీడియట్ కు పదవ తరగతి ఉత్తీర్ణత అయి కనీసం 15 సంవత్సరాల వయసు కలిగి ఉండాలని పేర్కొన్నారు. రెగ్యులర్ స్కూల్ /కాలేజీ కి వెళ్లలేని వారికి ప్రభుత్వం గుర్తించిన సర్టిఫికెట్లు లభిస్తాయని అట్టి సర్టిఫికేట్లతో ఉన్నత చదువులు, ఉద్యోగాలు,వివిధ టెక్నికల్ కోర్సులు చేసుకోవచ్చని తెలిపారు. పుట్టిన తేదీ, ధృవీకరణ పత్రం, ఇంటర్మీడియట్ అడ్మిషన్కి టిసి మార్క్ మెమో, కులం రెసిడెన్షియల్ సర్టిఫికెట్ తో అర్హతలు కలిగిన వారు మండల ప్రజా పరిషత్, ఉన్నత పాఠశాలలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# ఐక్యమత్యంతో పోరాడి నష్టపరిహారన్ని సాధించుకుందాం



## ఎకరాకు 50 వేలు చెల్లించాలి
## అఖిలపక్షం నాయకుల డిమాండ్

తాడ్వాయి సెప్టెంబర్ 12మేజర్ న్యూస్ సూర్య : ఐకమత్యంతో పోరాడి నష్టపరిహారాన్ని సాధించుకుందాంమని బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి జెడ్పి మాజీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు.శుక్రవారం మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర ప్రతీ రెండేళ్ళకొకసారి జరిగే జాతర సందర్భంగా పంట నష్టపోతున్న భూములకు యాభై(50) వేల రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని రైతులు అఖిలపక్షం డిమాండ్ చేశారు. మేడారం జాతర పంట నష్టపరిహార సాధన సమితి ఆలం కృష్ణార్జున్ అధ్యక్షతన జరిగిన రైతుల విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిధిలుగా బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, సిపిఎం రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మవెంకటరెడ్డి,ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడారం జాతర సందర్భంగా రెండవ పంట నష్టపోతున్న మేడారం,ఊరట్టం, నార్లాపూర్,వెంగళపూర్ రైతులు మేడారం జాతర పంట నష్టపరిహార సాధన సమితి ఏర్పాటు చేసుకొని పంట నష్టపోతున్న ప్రతీ ఎకరానికి 50 వేల రూపాయలు పంట నష్టపరిహారం ఇవ్వాలి అని చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు.పంట నష్టపరిహారానికి సంబంధించిన ప్రభుత్వ జిఒ ఇచ్చేంత వరకు రైతులు ఐకమత్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.అలాగే మేడారం ప్రాంత రైతుల ప్రధాన సమస్య అయినటువంటి కరకట్టను ఎత్తు పెంచాలని,తూముల వాగు పై కరకట్ట నిర్మించాలని డిమాండ్ చేశారు.రైతులు పంట నష్టపరిహారం సాధించే వరకు రైతుల వెన్నంటే ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రామసహాయం శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచులు గొంది శ్రీధర్,చిడం బాబురావు,గడ్డం అరుణ,సిద్ధబోయిన శివరాజ్, కమిటి ఉపాధ్యాక్షులు: జంగా హనుమంత రెడ్డి, భుక్య శ్రీను,అల్లెం కిరణ్,గొంది రమేష్,మొక్క నరేందర్,ప్రధాన కార్యదర్శులు చర్ప చంద్రశేఖర్,ముర్తేష్,సతీష్, సంకె ప్రణయ్.బిజెపి నాయకులు శ్యామ్ ప్రసాద్,గూగులోత్ స్వరూప,పళ్ళ బుచ్చయ్య, జవహర్,కృష్ణాకర్ రావు, తాళ్ళపల్లి లక్ష్మణ్ గౌడ్, మాదరి శ్రీకాంత్, సిపిఎం జిల్లా నాయకులు ఆలేం అశోక్,మహిళా అధ్యక్షురాలు సరోజన,ప్రధాన కార్యదర్శి కొప్పుల బతుకమ్మ పాటు మంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి




## ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్: విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అదునపు కలెక్టర్ అశోక్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ మాట్లాడుతూ శిధిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ పాఠశాలల,కళాశాలలు, ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లను వెంటనే అధికారులు గుర్తించి కొత్త భవనాలు నిర్మించాలని , కొత్త పాఠశాలలు, హాస్టళ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. యూనివర్సిటీ పీజీ కళాశాల కోసం సొంత భవనాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు.సొంత భవనం అయ్యేలోపు పీజీ కళాశాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు గదులను ఏర్పాటు చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, ప్రైవేటు కార్పొరేట్ ఫీజులు దోపిడి అరికట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోతే అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని జోసెఫ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు దొంతరబోయిన అజయ్,మేడి శేఖర్, ఎండి హమీద్, శేఖర్, విష్ణు పవన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ జిఎఫ్ఐ లో జోనల్ స్థాయికి ఎంజీఎం పాఠశాల విద్యార్థుల ఎంపిక

గణపురం రూరల్ సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య:ఎస్ జి ఎఫ్ ఐ లో జోనల్ స్థాయికి ఎంజీఎం పాఠశాల విద్యార్థుల ఎంపికయ్యారు. జిల్లా,గ్రామీణ స్థాయి విద్యార్థిని, విద్యార్థుల్లో దాగిన క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 10 వ తేదీన మండల స్థాయిలో జరిగిన అండర్ 14 ఖో ఖో,కబడ్డీ అండర్ 17 ఖో ఖో, కబడ్డీ విభాగాలలో చెల్పూర్ గ్రామంలోని ఎంజీఎం హైస్కూల్ విద్యార్థిని ,విద్యార్థులు 09 మంది ఎంపికయ్యారు. జోనల్ స్థాయికి ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులను పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కబడ్డీ జిల్లా బెస్ట్ రిఫరర్ గా కన్నం రమేష్ ఎన్నికైనందుకు పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ అభినందించి, విద్యార్థులకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి,సిలువేరు శ్రీనివాస్,ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ బాల్యవివాహాల వ్యతిరేక దినోత్సవం




భూపాలపల్లి టౌన్ సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జామా మసీద్ ప్రాంగణంలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సహాయ ఎన్జీవో కోఆర్డినేటర్ తిరుపతి శాస్త్రాల ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బాల్యవివాహాల నిర్మూలన అన్ని రకాల మత పెద్దలు మతగురువుల్లో ప్రజల్లో అవగాహన కోసం ప్రపంచవ్యాప్తంగా 39 దేశాలలో సెప్టెంబర్ 12 నుండి 14 వరకు ప్రపంచ బాల్యవివాహాల వ్యతిరేక దినోత్సవం జరుపుతుంది అందులో వివాహాలను నిర్వహించే మత పెద్దలు గురువులను భాగస్తులను చేస్తూ బావి భారతం నిర్మాణానికి మత గురువులు చేయుతనివ్వాలంటూ నేడు జామా మసీద్ కమిటీ సభ్యుల చే బాల్యవివాహాలను అరికట్టడం కోసం బాలికల అభ్యున్నతి కోసం బలమైన భారతదేశ నిర్మాణం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మసీద్ అధ్యక్షులు హబీబ్ ఆఫీజ్, మాజీ కౌన్సిలర్ ఇర్ఫాన్, ఇమ్రాన్ బాబర్, ఇస్మాయిల్, ఫయాజ్,ముస్లిం సోదరులు చైల్ రైట్స్ డిపార్ట్మెంట్ సహాయ ఎన్జీవో కోఆర్డినేటర్ సామల శ్రీలత, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వనదేవతల శాపం తలుగుతుంది



### తప్పుడు వార్తలు రాస్తున్న దినపత్రిక పై చర్యలు తీసుకుంటాం

### వనదేవతల జాతరకు 300 కోట్లు కేటాయించాం

### పూజారుల అంగీకరం మేరకే నూతన గద్దెల విస్తరణ

### ములుగు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి,మాజీ సర్పంచ్ ఇర్పా సునీల్ దొర

తాడ్వాయి సెప్టెంబర్ 12మేజర్ న్యూస్ సూర్య : ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున భక్తుల సౌకర్యం కోసం పూజార్ల నిర్ణయం మేరకే నూతన గద్దెల విస్తరణ జరుగుతుందని ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,మాజీ సర్పంచ్ సునీల్ దొర అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ జాతరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి 300 కోట్ల రూపాయలతో శాశ్వత అభివృద్ధి పనులు చేయడానికి ముందడుగు వేయడం ఆదివాసులకు శుభపరిణామం.ఆదివాసి సంఘాలు,పూజారులు, హార్షం వ్యక్తం చేస్తున్నాం. కుట్రలు , కుతంత్రాలు టిఆర్ఎస్ పార్టీ సూక్తులుగా మారి ఉన్న నమస్తే తెలంగాణ పత్రిక దానిపై దృష్ప్రచారాన్ని రాసి సోషల్ మీడియాలో విచ్చలవిడిగా ప్రచారం చేస్తున్నారు.అనవసరంగా అబద్ధపు వార్తలు రాసిన నమస్తే తెలంగాణ,యాజమాన్యానికి ఇప్పటికైనా తప్పుడు వార్తలు రాయడం మానుకోండి లేదంటే సమ్మక్క సారలమ్మ తల్లుల శాపం మీకు తప్పకుండా తగులుతుందని అన్నారు. అమ్మవార్ల దర్శనం కొరకు కోటి మందికి పైగా వచ్చే భక్తులు దర్శనం చేసుకునే సమయంలో ప్రతీ ఏటా ఈ ఇబ్బందికి గురవుతున్నారు.ఈ సారి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని పేర్కొన్నారు. ఆదివాసి మహిళా మంత్రిగా ఉన్న సీతక్క చొరవతో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 2026 మహా జాతర సమ్మక్క సారలమ్మ మహా కుంభమేళా గా నిర్వహిస్తుంటే కళ్ళు మండి దుష్ప్రచారాలకు తెరలేపి అసత్యపు వార్తలు రాస్తూ ప్రజలను మభ్యపెడుతూ మేము రాయడం వల్లనే రేవంత్ సర్కార్ దిగి వచ్చిందని నమస్తే తెలంగాణ పత్రిక ఇవన్నీటికి కారణం మేమే అని చెప్పుకుంటున్న యాజమాన్యం తప్పకుండా మీ పైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.టిఆర్ఎస్ పార్టీకి 10 ఏళ్ల అధికారంలో ఉన్నప్పుడు మేడారం వన దేవతలను ఎన్నిసార్లు దర్శనం చేసుకున్నారో ఎన్ని నిధులు మంజూరు చేశారో మేడారం చుట్టుపక్కల గ్రామాలను ఎంత అభివృద్ధి పథంలో ముందుకు నడిపారో ఒకసారి తెలుసుకొండి.సమ్మక్క సారలమ్మ దర్శనం కు వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దర్శనం చేసుకునే విధంగా మొదటగా సమ్మక్క,సారలమ్మ ,గద్దెలను దర్శించుకొని వెళ్ళడం జరుగుతోంది.అనంతరం సమ్మక్క భర్త అయిన పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలను దర్శనం చేసుకొనుటకు భక్తులకు ఇబ్బంది జరుగుతుంది అందుకే ప్రతి ఒక్కరికి ఈ నాలుగు గద్దెలను భక్తులకు ఒకే సారి దర్శనం అయ్యేవిధంగా మార్చుటకు పుజారుల నిర్ణయం మేరకే ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. మేడారం చుట్టుపక్కల గ్రామాల రైతులకు సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా రైతులకు పంట నష్టం జరుగుతున్నది వాస్తవమే ఈసారి రైతన్నలకు పంట నష్టపరిహారం గురించి మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి వారికి పంట నష్టపరిహారం అందించేలా చూస్తామని రైతులెవ్వరు అధైర్య పడద్దు రైతులకు అండగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు పాయం కోటేశ్వరరావు,మండల అధ్యక్షుడు మోకాళ్ళ వెంకటేష్, మహిళా మండల అధ్యక్షురాలు కొర్నిబెల్లి సావిత్రి, నాయకులు సూర్యనారాయణ, ఆనంద్,ఆదివాసి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

### సమాచారాన్నివ్వకుండా లోయర్ మానేరు డ్యాం నుండి

## నీటిని విడుదల చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

టేకుమట్ల సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య : ప్రజలకు, అధికారులకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే అలుగునూరు లోయర్ మానేరు డ్యాం పది గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదిలి మానేరు తీర ప్రాంత ప్రజలు భయభ్రాంతులకు గురయ్యేలా చేసిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు డిమాండ్ చేశారు. ఈరోజు ఉదయం మానేరు డ్యాం గేట్లు ఎత్తడంతో ఒక్కసారి వరద ఉధృతి పెరిగింది. ఈ క్రమంలోనే భూపాలపల్లి నియోజకవర్గం టేకుమట్ల మండలం గరిమిళ్లపల్లి – పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామాల మధ్య ఉన్న వాగులో స్థానికులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కొరకు రెవెన్యూ, పోలీసు శాఖల అనుమతితో ఇసుకను ట్రాక్టర్ లలో నింపుకునే క్రమంలో వరదకు ట్రాక్టర్లు కొద్దిదూరం కొట్టుకుపోయాయి. స్థానిక ప్రజలు, టేకుమట్ల పోలీసుల సహాయంతో వాగులో చిక్కుకున్న నలుగురిని ప్రాణాపాయంతో ఒడ్డుకు చేర్చారు. కాగా, నిజామాబాద్ జిల్లా పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విషయం





తెలుసుకుని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, జిల్లా అధికారులతో ఫోన్లో మాట్లాడి అప్రమత్తం చేశారు. ఎమ్మెల్యే నిజామాబాద్ పర్యటన ముగించుకుని నేరుగా రాత్రి 8 గంటల సమయంలో ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాద వివరాలను ఎమ్మెల్యే అక్కడున్న వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఎమ్మెల్యే ఆదేశించారు. వివిధ ప్రసార మాధ్యమాలల్లో సమాచారం ఇవ్వకుండానే లోయర్ మానేరు డ్యాం పది గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదిలిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. కాగా, చాకచక్యంతో వ్యవహరించి వాగులో చిక్కుకున్న నలుగురిని కాపాడిన స్థానికులను, చిట్యాల సీఐ మల్లేష్, టేకుమట్ల ఎస్సై సుధాకర్, సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు. ఇటువంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆయా శాఖల అధికారులకు ఎమ్మెల్యే సత్యనారాయణ రావు సూచించారు.

---

### హాస్టళ్లలో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్ల నిరవధిక సమ్మె



ఏటూరునాగారం, సెప్టెంబర్12( మేజర్ న్యూస్ సూర్య ): ఏటూరునాగారం మండల కేంద్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో,హాస్టళ్లలో పని చేస్తున్న డైలీ వేజ్ వర్కర్ల ను పర్మినెంట్ చేయాలని శుక్రవారం తాళ్ళగడ్డ హాస్టల్ గేటు ముందు డైలీ వేజ్ వర్కర్లు నిరవధిక సమ్మెకు దిగారు.ఈ సందర్భంగా కొప్పుల కమల మాట్లాడుతూ, జీవో 64 ను నిలిపివేసి, పాత పద్దతిలో వేతనాలు చెల్లించాలని,పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని అన్నారు.212 జీవో ను సవరించి 2014 నాటికి 5 సంవత్సరాలు సర్వీస్ దాటిన వారి అందరిని పర్మినెంట్ చేయాలని, మిగిలిన వారి అందరిని టైం స్కెల్ ఇవ్వాలని,ఔట్ సోర్సింగ్ విధానం అమలు చేయరాదని, జీవో 64 తో నష్ట పోతున్నామని అన్నారు.కలెక్టర్ గెజిట్ కనీస వేతనాల ప్రకారం యధావిధిగా వేతనాలు చెల్లించాలని ,ప్రమాద భీమా కల్పించాలని, వారాంతపు సెలవులు అమలు చేయాలని,పలు డిమాండ్లతో హాస్టల్ గేటు ముందు నిరవధిక సమ్మె కు దిగారు.లేదా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. ఇట్టి కార్యక్రమంలో మల్లెల జయలక్ష్మి,పాలకుర్తి లక్ష్మీ,చింత సమ్మక్క, బండ సారక్క,తెల్లం సాంబయ్య, గౌరబోయిన సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి జాతరగా ముందు తరాలకు అందిస్తాం



## ఆదివాసీల చారిత్రక మూలాలు బొమ్మలతో గుడి నిర్మాణం

### ప్రణాళిక చేసిన పూజారులు, ఆదివాసి ప్రతినిధులు

తాడ్వాయి సెప్టెంబర్ 12మేజర్ న్యూస్ సూర్య : సమ్మక్క సారలమ్మ అదివాసి జాతరను ప్రకృతి జాతరగా ముందు తరాలకు అందిస్తామని సమన్వయ కమిటీ సమావేశంలో శుక్రవారం మేడారంలో ఐటిడిఏ క్యాంప్ లో జాతర పూజారులు,ఆదివాసి సంఘాల ముఖ్య ప్రతినిధుల సమావేశం లో పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు అధ్యక్షతన ఆలయ నిర్మాణం యొక్క ఆర్కిటెక్చర్, కోయల చారిత్రక మూలాలు, చిత్రలిపి, పడగ గుడ్డల లిపి 3 నుండి 7 గొట్ల మూలాలపై సుదీర్ఘంగా చర్చించారు.కోయల రాజరిక చరిత్ర ఆనవాళ్ల ప ప్రభుత్వం నిర్మించే గుడిలో ఏ మతం ప్రభావం ఉండవద్దు అని మళ్ళీ 1000 సంవత్సరాలు సజీవంగా ఉండేలా కోయల చరిత్ర నిలిచేలా వేల్పు జాతర ల చరిత్ర బాహ్య ప్రపంచం కి తెలిసేలా ఆలయంలోన ప్రహరీ నిర్మాణం ఇరువైపుల ఉండాలని తీర్మానించారు.డాలు గుడ్డ లో ఉన్న పూర్వ చరిత్ర, చిత్రలిపి నీ ఆదివాసి జీవన విధానం గోడలపై నిర్మించాలని తీర్మానించారు.ఆలయ ద్వారాలు కూడ పూర్వం కోయ ద్వారాలు ఉన్న విధంగానే నిర్మించే విధంగా ప్రధాన ద్వారం పై 5 గొట్టు సమ్మక్క మూడవ గొట్టు సారలమ్మ పూజారులు సిద్ధబోయిన, గోవిందరాజు మూలాలు కోయల గొట్టు గోత్రాల ఏర్పాటు సందర్భాలు ఉంటాయని పవిత్ర జంతువులు, చెట్లు ,పక్షులు,ఉంటాయని సిద్ధబోయిన వారి పూజ విధాన పద్ధతులు ఉంటాయని మిగిలిన 8 ద్వారాలలో 5 వ గొట్టు సమ్మక్క 3 వ గొట్టు సారలమ్మ 4 వ గొట్టు పగిడిద్దరాజు,గోవిందరాజు, వడ్డే పూజారి గోత్రం ద్వారాలు మూల చరిత్ర వస్తుంది అన్నారు.మత బొమ్మలు మా ఆలయంలో నిర్మించటం మేము ఒప్పు కొము అని తీర్మానించారు.పూర్తిగా మేడారం ప్రకృతి జాతర అని జంతువులు చెట్లు పక్షులు ప్రకృతితో ఆదివాసీల సంబంధం మా పూర్వ చరిత్ర లే గుడి పై వచి ప్రపంచం లో ప్రకృతి జాతర గా మా ముందు తరాలకు అందిస్తాం అని సమావేశం తీర్మానం చేశారు.గుడి లో పేర్చే బొమ్మల ను పెన్ డ్రైవ్ లో వేసి జిల్లా కలెక్టర్ కి పంపినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుందేబ రాష్ట్ర అధ్యక్షులు డామైపతి అరుణ్ కుమార్,పూజారులు చందా రఘుపతి,సిద్ధబోయిన స్వామి,నర్సింగరావు,అరుణ్, కోక్కర రమేష్, అభ్యుదయ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ముద్దబోయిన రవి,ఏ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి ,సమ్మక్క సారలమ్మ పరిశోధన కేంద్రం కోరం లక్మన్ పాల్గొన్నారు.

---

ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తున్న

# గ్రామ పంచాయితీలకి సర్పంచ్లు లేరు

### బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు తాడూర్ రఘు



ఏటూరునాగారం, సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య : బీఆర్ ఎస్ నాయకులు తాడూరి రఘు శుక్ర వారం విలేకరులతో మాట్లాడు తూ, ఆరు గ్యారంటీలు 420 హామీలు, పింఛన్లు, రైతుబంధు, ముఖ్యంగా అన్నదాతల కు యూరియా ఇవ్వ లేని ఈ అసమర్ధ కాంగ్రెస్ పార్టీని ఒడిస్తారానే భయంతోనే స్థానిక సంస్థలు జడ్పీటీసీ,ఎంపీటీసీ ఎలక్ష న్లు పెట్టడం లేదు ఇప్పటికి రెండు సంవత్సరాలు స్పెషల్ ఆఫీసర్ పరిపాలన సాగించారు. మీరు ఎన్ని రోజులు వాయిదా వేసిన మీకు ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉంది. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో తెలంగాణ జాతిపిత బి అర్ ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు గౌరవ కెసిఆర్ 10 సంవత్సరాల పాలనలో సర్పంచ్ ఎలక్షన్లు ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగాయి.పింఛన్లు గాని రైతుబంధు, రైతుబీమా, గతంలో అన్నదాతల ను ఇబ్బంది పెట్టొద్దనిఎండాకాలం లోనే తెప్పించేవారు కెసిఆర్ . కానీ ఇప్పుడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఇవ్వట్లేదు అని మాయ మాటలు చెప్తుంది. గత బి అర్ ఎస్ హయాంలో కూడా కేంద్రంలో ఉంది కూడా ఇప్ప్పుడున్న బీజేపీ నే కదా ఇంకా ప్రజలను మోసం చేయాలనీ చూడకండి. తెలంగాణ ప్రజలు, రైతుల కోసం బి అర్ ఎస్ ఎప్పుడు అండగా ఉంటుంది అని అన్నారు.

---

## జిల్లా పరిషత్ పాఠశాలలో

# వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడలు ప్రారంభం



ఏటూరునాగారం, సెప్టెంబర్12 ( మేజర్ న్యూస్ సూర్య ): 69 వ ఎస్ జి ఎఫ్ ఐ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా గేమ్స్ లను ఏటూరునాగారం మండల కేంద్రం లోని జెడ్పి హెచ్ ఎస్ పాఠశాల గ్రౌండ్ లో క్రీడా పాఠశాలల ఆటలను శుక్రవారం స్థానిక సిఐ అనుముల శ్రీనివాస్,,మండల విద్యాధికారి,కొయ్యడ మల్లయ్య లు కలిసి వాలీబాల, కబడ్డీ, ఖోఖో క్రీడలను ప్రారంభించారు ఈ యెక్క ఆటల కార్యక్రమంలో స్థానిక పాఠశాల హెడ్ మాస్టర్ వాసం సాంబాశివరావు క్రీడల సెక్రటరీ సి హెచ్ రమేష్, పి డి లు మున్వర్, పద్మశ్రీ, రవి, స్వరూప, పృద్వి, గణేష్ వెంకటేష్ పాల్గొన్నారు. ఈ పోటీలలో 200 మంది విద్యార్థులు అండర్ – 14, అండర్ –17 బాలికలు, బాలుర విభాగం లో సెలక్షన్ కోసం పోటీ పడ్డారు.సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ చదువు తో పాటు క్రీడల్లో రాణించాలని అపుడే ఆరోగ్యకరమైన సమాజం నిర్మితమౌతుందని విద్యార్థులకు ఈ సందర్భంగా సూచించారు.



---

## డ్రంక్ అండ్ డ్రైవ్ పై

# పోలీసుల ప్రత్యేక దృష్టి

### మద్యం సేవించి వాహనాలు నడిపిన 34 మందికి జరిమానా



గోవిందరావుపేట, సెప్టెంబర్ 12 (మేజర్ న్యూస్ సూర్య) మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న డ్రంక్ అండ్ డ్రైవ్ పై పసర పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. పసర ఎస్సై అచ్చ కమలాకర్ తన సిబ్బందితో కలిసి మండల కేంద్రంలో వాహనాలు తనిఖీచేగా 34 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్టు గుర్తించారు. వీరికి బ్రీత్ అనలైజర్ తో తనిఖీచేగా మద్యం సేవించి ఉన్నారని నివేదిక వచ్చింది. దీంతో ములుగు జే ఎఫ్ సి ఎం మేజిస్ట్రేట్ జోష్ణ ముందు హాజరు పరచగా విచారణ చేసి 34 మందికి 37వేల రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపి విలువైన ప్రాణాలను తీసుకోవద్దని హితవు పలికారు. రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా గమ్యం చేరుకోవాలని సూచించారు. ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

---

## రోడ్డు ప్రమాదంలో

# గాయపడిన రేషన్ డీలర్

### చికిత్స పొందుతూ మృతి



చిట్యాల, సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్: విధులు నిర్వహించుకొని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్న క్రమంలో అదుపు తప్పి కింద పడటం తో గాయపడిన రేషన్ డీలర్ చికిత్స పొందుతూ శుక్రవా రం ఆసుపత్రిలో మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నా యి... మండలంలోని చైన్ పాక గ్రామ ప్రభుత్వ రేషన్ డీలర్ దాసారపు రాజయ్య (70) గత నెల 29న గ్రామంలో రేషన్ బియ్యం పంపిణీ చేసి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్న క్రమంలో అదుపు తప్పి కింద పడిపోయాడు. గాయపడిన రాజయ్య ను వరంగల్ లోని ఆసుపత్రిలో వైద్యం కోసం చేర్పించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రేషన్ డీలర్ దాసారపు రాజయ్య మృతి తీరని లోటు అని మండల చౌక ధరల సంఘం మండల అధ్యక్షులు మొకిరాల శ్యామల, మండలంలోని పలువురు డీలర్లు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

## ఉపాధ్యాయునికి ఘన సన్మానం



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 12):-** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవాన్ని జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో శాసన మండలి సభ్యులు శ్రీపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అడిషనల్ కలెక్టర్ మరియు జిల్లా విద్యా శాఖాధిఖారి పింకేష్ కుమార్, మహాత్మా హెల్పింగ్ హ్యాండ్ సొసైటీ వ్యవస్థాపకులు గంట రవీందర్ మరియు జిల్లా అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు,

## టైఫాయిడ్ లాంటి వ్యాధులకు నివారణే శరణ్యం పిడిజి కన్నా




**జనగామ టౌన్ సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య** టైఫాయిడ్ లాంటి ప్రమాదకరమైన వ్యాధులకు నివారణ చర్యలే శరణ్యమని లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు అన్నారు. గురు శుక్రవారాలలో స్థానిక సెయింట్ మేరీస్ పాఠశాలలో లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్, సురక్ష వెల్ఫేర్ సొసైటీ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన టైఫాయిడ్ వాక్సినేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జె థామస్ క్లబ్ అధ్యక్షుడు కారంపూడి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ గవర్నర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రత్యేకించి సీజన్ మారిన సందర్భాలలో జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు ఉపాధ్యాయులు రాజిరెడ్డి ప్రమీల నర్మదా లు కోఆర్డినేటర్ లు గా వ్యవహరించిన ఈ శిబిరంలో 500 మంది విద్యార్థులకు రాయితీతో టైఫాయిడ్ వాక్సినేషన్ చేశారు. క్లబ్ కార్యదర్శి పులుగం సురేశ్ కుమార్ కోశాధికారి సుదగాని ప్రవీణ్ కుమార్ సురక్ష వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ రాగి కరుణాకర్ డా కార్తీక్, సభ్యులు అరుణ్ సిద్దు పాల్గొన్నారు.

## అన్న ప్రసాద వితరణ



**జనగామ టౌన్ సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య** లయన్స్ క్లబ్ జనగామ బి బాయ్స్ సభ్యురాలు గుర్రాల శిల్పారెడ్డి తండ్రిగారైన కీర్తిశేషులు గుర్రాల సుదర్శన్ రెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఉదయం స్థానిక రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు కన్నా శ్రీనివాస్ మాట్లాడుతూ దివంగత బంధువుల స్మారకర్థం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల ఆకలీతో ఉన్నవారినీ ఆదుకున్న సంతృప్తి లభిస్తుందని అన్నారు. తక్కువ ఖర్చుతో అవసరార్థులను ఆదుకునే ఈ ప్రక్రియ అన్నప్రసాద వితరణ లయన్స్ అంతర్జాతీయ ప్రధాన కార్యములలో ఒకటి గా ఉన్నదని తెలిపారు. కార్యక్రమంలో క్లబ్బు కార్యదర్శి బూరెడ్డి ప్రమోద్ రెడ్డి, కోశాధికారి మంగ వెంకటేశ్వర్లు, కలిపాక బాలరాజు, బి. శ్రీకాంత్ రెడ్డి, లింగాజీ పాల్గొన్నారు.

# దేశ ఐక్యతకు హిందీ ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉంది

### – ప్రభుత్వ బడుల పరిరక్షణ మన బాధ్యత రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడి సన్మానం




**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 12):-** ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణలో హిందీ ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని ఓబుల్ కేశవాపూర్ ఉన్నత పాఠశాల హిందీ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు నిమ్మ వాసుదేవ రెడ్డి అన్నారు. హిందీ కాంప్లెక్స్ లో వారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీ మిర్యాల రమేష్ ని ఘనంగా సన్మానించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మిర్యాల రమేష్ విద్యారంగానికి వృత్తి నిబద్ధతతో పాటు క్రమశిక్షణ కలిగిన ఉపాధ్యాయునిగా ఎనలేని కృషి చేశారని వారికి సముచితమైనటువంటి స్థానంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఇవ్వడం సరైనదని ఇది హిందీ ఉపాధ్యాయ లోకానికి గర్వకారణమని వారు అన్నారు. రమేష్ మాట్లాడుతూ విద్యరంగంలో సేవ చేయడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను విద్యార్థులకు సేవ చేయడం అంటే సమాజాన్ని నిర్మించేటువంటి కార్యక్రమంలో మనం భాగస్వామ్యం కావడమే అని అందరు ప్రభుత్వ విద్యారంగాని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సమన్వయకర్తగా ఎనగందులో వజ్రయ్య వ్యవహరించారు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి. నరసింహారెడ్డి ,దామోదర్ రెడ్డి, వేణుగోపాల్ ,జలీల్ ,ఆఫీసర్ ,భారతి, గాయత్రి ,సుకుమారి, విజయలక్ష్మి మరియు మూడు మండలాలకు చెందిన హిందీ ఉపాధ్యాయులు (లింగాల గణపురం జనగామ బచ్చన్నపేట ) తో పాటు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం కూడా రాష్ట్ర ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మరియు ఉద్యోగ విరమణ చేసిన మిర్యాల రమేష్ ఘనంగా సన్మానించారు.

# గాంధీజీ లక్ష విగ్రహాల ప్రదర్శనలో పాల్గొనుటకు జనగామ వాసులకు ఆహ్వానము



**జనగామ టౌన్ సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య** హైదరాబాద్ లో జరిగే లక్ష గాంధీజీ విగ్రహాల ప్రదర్శనలో జనగామ జిల్లా నుండి అధిక సంఖ్యలో ప్రజలు గాంధీ అభిమానులు పాల్గొని విజయవంతం చేయగలరని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కె. సంజయిరెడ్డి కోరారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ్నన్ ప్రతిష్ఠాన్ స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా అక్టోబర్ లో 10 నుండి 14 వ తేదీ వరకు నిర్వహించే వేడుక లో వేలాది మంది పాల్గొంటారని, ఈ వేడుక గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లోకి ఎక్కిస్తారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సంజయ్ రెడ్డి టీమ్ సభ్యులు పూర్వ నల్లగొండ వరంగల్ జిల్లాలలో పర్యటిస్తు ఈ రోజు జనగామ సందర్శించారు. ఈ సందర్భంగా సంబంధిత పోస్టర్ ను ఆవిష్కరించి గాంధీజీ లక్ష విగ్రహాల ప్రదర్శన వేడుకలో జనగామ నుండి అధిక సంఖ్యలో పాల్గొగొంటామని జిల్లా బాధ్యులు కన్నపరశు రాములు, గూడూరు మదన్ మోహన్ లు ప్రకటించారు. కలసాని సంజయ్ రెడ్డి తోపాటు రాష్ట్ర కార్యదర్శి,నమిల శంకర్, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి,ముద్దండి రవితేజరెడ్డి., యువజన విబాగం రాష్ట్ర అధికార ప్రతినిధి, అనిపెద్ది శ్రీకాంత్ యువజన విభాగం రాష్ట్రం ఉపదాక్షుడుసంతోష్‌రెడ్డి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చంద్రగిరి రాజ్ కుమార్ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి సిద్దం శివ యువజన విభాగం జనగాం జిల్లా కార్యదర్శి మంగా వెంకటేశ్వర్లు మంగ బిక్షపతి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేల పనితీరును ప్రజలు ఎండగట్టాలి

- ప్రజా ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం
- స్థానిక సమస్యల పై స్పందించని అధికారులు
- తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవ ముగింపు సభకు సిపిఎం ప్రధాన కార్యదర్శి రాక
- సిపిఎం జనగాం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి




**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 12):-** జనగామ సిపిఎం కార్యాలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను స్థానిక ఎమ్మెల్యేలు మరియు ఎంపీలు పట్టించుకోవడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు ప్రజలు వర్షాకాలంతో ఎక్కడి రోడ్లు అక్కడనే గుంతలు గుంతలు గా మారి అనేకమైన ప్రమాదాలకు గురవుతున్నారు చిన్న పిల్లలు స్కూలుకు పోతున్న సందర్భంలో ప్రమాదాలు ఐతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు అని అన్నారు ప్రధానంగా జనగామ నుండి హుస్నాబాద్ వెళ్లే మెయిన్ రోడ్డు పూర్తిగా పుట్టుక పోయింది. కాబట్టి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు కావున బ్రిడ్జిని వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అన్నారు గ్రామాలలో వీధిలైట్లు కూడా వేయడం లేదు ఎందుకు వేయడం లేదు అని అంటే గ్రామపంచాయతీలో కేంద్రం నుండి గాని రాష్ట్రం నుండి గాని బడ్జెట్ లేవు అని అంటున్నారు ప్రజలు రాత్రిపూట కుప్పలతో కోతులతో అనేకమైన ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు . జనగామ జిల్లా కేంద్రంలో అవినీతితో అధికారులు ఉంటున్నారు ఉద్యోగాలలో సమయపాలన లేకుండా ఉంటున్నారు ప్రధానంగా చంపగుల్స్ హాస్పిటల్ ఏరియా హాస్పిటల్ లో డాక్టర్లు ప్రైవేటు హాస్పటల్ పెట్టుకుని ప్రజలకు సేవలు అందించకుండా ఎక్కువ వాళ్ళ హాస్పిటల్ లోనే సమయానికి వచ్చి గవర్నమెంట్ హాస్పిటల్ లో హాజరు వేసుకొని పోతున్నటువంటిది ఉన్నారు కాబట్టి ఎమ్మెల్యేలు ఎంపీలు కలెక్టర్ స్పందించి అధికారుల సమయపాలన చూస్తూ ప్రజలకు పాలన అందించాలని అన్నారు. జనగామ పట్టణంలో గ్రామాలలో పారిశుధ్యం అనేది లేదు ఎందుకంటే వర్షాకాలం కాబట్టి అనేకమైనటువంటి దోమల ద్వారా డెంగ్యూ జ్వరాలు ప్రభలుతున్నాయి . గతంలో వర్షాకాలం రాగానే గ్రామాలలో పట్టణ వార్డులలో బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ ఫాగ్ స్ప్రేస్తో దోమలను నివారించేది ఉండేది మున్సిపల్ యంత్రాంగం జనగామ పట్టణంలో యంత్రాల కొనుక్కోస్తున్నారు కానీ కాదు ఎక్కడ చేయడం లేదు బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదు పారిశుద్ధ్యమంతా అస్తవ్యస్తంగా ఉన్నది అని ఆవేదన వ్యక్తం చేశారు. నిజంగా మున్సిపాలిటీలో కుక్కలను కోతులను నివారించడంలో పూర్తిగా మున్సిపల్ కమిషనర్ విఫలమయ్యారు అని అన్నారు జనగామ పట్టణంలో కుక్కలు కోతులు స్కూల్లో దగ్గర పిల్లలను కరుస్తూ ఉన్నాయి అధికారులు పట్టించుకోవడం లేదు ఇందిరమ్మ ఇండ్లు అని పేద ప్రజలకు ఇస్తామని గొప్పలు చెప్తున్నారు కానీ వార్డు ఆఫీసర్లు ఇండ్లు ఉన్నవారికి మళ్ళీ ఇండ్లు ఇచ్చారు ఇదేనా ఇందిరమ్మ రాజ్యము అని ప్రశ్నించారు.. జనగాం పట్టణంలో డబల్ ఫ్లోర్ బిల్డింగ్ ఉన్న వారికి కూడా ఇందిర మైండ్లో ఇవ్వడంలో వార్డ్ ఆఫీసర్ల ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు ఇప్పటికైనా ఇందిరమ్మ ఇండ్లు జనగామ పట్టణంలో పూర్తిగా ప్రక్కలను పేదవారికి ఇవ్వాలి తప్ప ఇల్లు ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వొద్దని అన్నారు . ప్లాటు లేని వారికి కూడా ఇండ్ల కోసం స్థలాన్ని కేటాయించి వారికి కూడా ఇండ్ల లోన్లు ఇవ్వాలని అన్నారు భర్త చనిపోయిన వారు ఈ 12 సంవత్సరాల కాలంలో చాలామంది పెన్షన్ కోసం అప్లై చేసుకున్నారు వీరితోపాటు వృద్ధాప్య చేనేత బీడీ వికలాంగులు మొదలైన వారు పెన్షన్ కోసం మీసేవ చుట్టూ మరియు కలెక్టర్ కార్యాలయం చుట్టూ చెప్పులు అడిగేలా తిరుగుతున్న పట్టించుకోవడం లేదు అప్లై తప్ప పెన్షన్ వచ్చేటువంటి పాపాన లేదు .ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెన్షన్లు మంజూరు చేయాలని అన్నారు పట్టణంలో హైదరాబాదు రోడ్డు పెద్ద డ్రైనేజీ కడతా ఉన్నారు అది నత్త నడక నడుస్తా ఉంది వర్షాకాలం కాబట్టి ప్రజలు రాత్రి వర్షానికి నడుము లోతు నీళ్లు వచ్చి ఇబ్బందులు పడ్డారు అని అన్నారు నేషనల్ హైవే సిద్దిపేట రోడ్డు ఇటువంటి హెచ్చరిక బోర్డు లేకుండా రోడ్డు మీద పనిచేస్తున్నారు దీనివల్ల వర్షానికి రోడ్డు మొత్తం బ్లాక్ అయిపోయింది ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు అని అన్నారు వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ జనగామ పట్టణ బహిరంగ సభకు వస్తున్నారు కావున జనగామ జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ప్రజా సమస్యలపై సిపిఎం భవిష్యత్తు వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వానికి పుచ్చుకొని ప్రజా ఉద్యమాలు చేపడతామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈర్రి అహల్య రాపర్తి రాజు సింగారపు రమేష్ బొట్ల శేఖర్ జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి సుంచు విజేందర్ భూక్య చందు నాయక్ బెల్లంకొండ వెంకటేష్ మునిగాల రమేష్ కొడెపాక యాకయ్య బిట్ల గణేష్ బోడ నరేందర్ మాచర్ల సారయ్య పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకట మల్లయ్య కళ్యాణం లింగం బోట్ల శ్రావణ్ పల్లెర్ల లలిత బండ సౌందర్య సుధాకర్ పోతులూరి కనకాచారి తదితరులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు పాముకుంట్ల పెద్ద యాదగిరి గౌడ్

**జనగామ టౌన్ సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య** జనగామ జిల్లా గౌడ సమాజంలో పేరు గాంచిన దివంగత నాయకుడు పాముకుంట్ల పెద్ద యాదగిరి గౌడ్ చిరస్మరణీయుడని గౌడ సంఘ నాయకులు గుర్తు చేశారు. ఆయన తొలి వర్ధంతి సందర్భంగా ఆయన కుమారులు మధుసూదన్ సుధాకర్, సంతోష్ లు ఎన్.ఎం. ఆర్. గార్డెన్ ఆవరణలో ఏర్పాటు చేసిన స్మారక సమావేశంలో పలువురు నాయకులు, బంధు మిత్రులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. జనగామ జిల్లా గోపా వ్యవస్థాపక అధ్యక్షుడు కన్నా పరశురాములు మాట్లాడుతూ జనగామ పట్టణం లో కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం స్థాపనలో పాముకుంట్ల లక్ష్మీనారాయణ, రంగు మల్లయ్య, పెద్ద యాదగిరి గౌడ్, దూలం సత్తయ్య లు ప్రాథమికంగా కృషి చేశారని గుర్తుచేశారు. జనగామ కల్లు గీత సహకార సంఘం, కోశాధికారిగా సుదీర్ఘ కాలం పనిచేసిన పెద్ద యాదగిరి గౌడ్ అనంతర కాలంలో అధ్యక్షునిగా పని చేసి అందరి అభిమానం చూరగొన్న నాయకుడు అని కొనియాడారు. సహకార సంఘం ప్రస్తుత బాధ్యులు దూలం సత్తయ్య, పాముకుంట్ల క్రిష్ణ గౌడ్ పాముకుంట్ల మధు గౌడ్, ఇంకా బత్తినీ నర్సింహులు, వి. విజయ్ కుమార్, కుమారస్వామి, వెంకటయ్య, నరసింహులు, చీకట్ల నవీన్, ముస్త్యాల ముత్తయ్య గౌడ్ పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.



# నూతన ఎంపీడీవోను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**బచ్చన్నపేట సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య)** బచ్చన్నపేట మండలలో నూతన ఎంపీడీవోగా మమత బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ,వారిని కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేస్తూ సమస్యలపై ఎప్పుడు అందుబాటులో ఉండాలని అందరికీ న్యాయం జరిగే విధంగా చూడాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్, మరియు మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, కొడవటూరు దేవస్థాన చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి , సీనియర్ నాయకులు గుర్రపు బాలరాజు, దిడిగ రమేష్ , గోలి బుచ్చిరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, కొన్నే గ్రామ శాఖ అధ్యక్షులు సిద్ధిరాములు, ఉప్పలయ, సత్తయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 12):-** జనగామ బొమ్మకూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పూర్వ ప్రాథమిక పాఠశాల లలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ ప్రాథమిక పాఠశాలలలో విధులు నిర్వర్తిస్తున్న అంగన్వాడీ టీచర్లను కేంద్రాలను సందర్శించి, వారు నిర్వహిస్తున్న విద్యా కార్యక్రమాలను పరిశీలించి అభినందించారు. అనంతరం వారిని సన్మానించారు. సన్మానం పొందినవారు ఉమా – బొమ్మకూర్ తండా పూర్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు హిమబిందు – బోడబండ తండా పూర్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు నాగమణి – బొమ్మకూర్ పూర్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు ప్రధానోపాధ్యాయులు మెరుగు రామరాజు మాట్లాడుతూ “చిన్నారులలో విద్యా పట్ల ఆసక్తి కలిగించడం, ప్రాథమిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో అంగన్వాడీ టీచర్ల పాత్ర కీలకమైంది.

# ఘనంగా సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి వేడుకలు

- ఘనంగా నివాళులర్పించిన సిపిఎం బచ్చన్నపేట మండల కమిటీ నాయకులు



**బచ్చన్నపేట సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్( సూర్య)** సిపిఎం అఖిలభారత మాజీ ప్రధాన కార్యదర్శి ఎర్రజెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పార్టీ మండల కమిటీ సభ్యులు సిపిఎం సీనియర్ నాయకులు రావుల రవీందర్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అయనా పుట్టినప్పటి నుండి చనిపోయేంతవరకు నిబద్ధతగల కమ్యూనిస్టుగా పేద ప్రజల కోసం పని చేశాసరని అన్నారు సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే విధంగా ప్రజా పోరాటాల నిర్వహించాలని ఏచూరికి మనమిచ్చే నివాళి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రామగల్ల అశోక్, కంత్రి ఐలయ్య, గంగరబోయిన సమ్మయ్య, బోదాసు సుధాకర్, బుర్రి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలి

- నూతన విద్యా విధానం రద్దు చేయాలి..
- విద్యార్థులు మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడాలి..
- ప్రభుత్వం సైన్స్ రంగం అభివృద్ధి పరచాలి...
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మేడబోయిన మమత




**జనగామ టౌన్ సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య :** విద్యార్థులకు శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మేడబోయిన మమతా అన్నారు. శుక్రవారం రోజున జనగామ జిల్లా కేంద్రంలో పూసల భవనం లో జనగమ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను ఆగస్టు 12నుండి 13 వరకుజరుగుతున్నాయి, మొదటి రోజు శిక్షణ తరగతుల ప్రారంభ సూచికగా స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలు కలిగిగా జెంగను జిల్లా అధ్యక్షులు పొదల లవ కుమార్ ఆవిష్కరించడం జరిగింది, అనంతరం సీతారాం ఏచూరి చిత్రానికి పూలమాలవేసి నివాళు లర్పించారు, శిక్షణ తరగతులను ప్రారంభ సభ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ అధ్యక్షతన, ప్రారంభ సభకు ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మేడబోయిన మమత హాజరై మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ విద్యా విధానం కోసం పోరాడాలని, పాలక ప్రభుత్వాలు శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, నూతన విద్యా విధానం అమలువైతే బడుగు బలహీన విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని, విద్యార్థులు మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సైన్స్ రంగాన్ని అభివృద్ధి పరచాలని విద్యార్థులకు మూఢనమ్మకాలు కాకుండా సైన్స్ రంగానికి ముగ్గు చూపే విధంగా తగిన నిధులు కేటాయించాలని, విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనపై అలవాటు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం విద్యార్థులపై మతత్వ భావాలను పెంచే విధంగా కృషి చేస్తుందని ఈ విధానంపై వ్యతిరేకంగా పోరాడాల్సింది, విద్యార్థులు మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని కేంద్ర ప్రభుత్వ మూడోసారి అధికారులు వచ్చిన తర్వాత విద్యలో కూడా కాషాయకరణ చేయడం కోసం పూర్తిగా విద్యాసంస్థల్లో దాడులు చేస్తావున్నది మతాల మధ్య కులాల మధ్య చిచ్చుపెట్టి మతోన్మాదానికి పేరు ఏ విధంగా ప్రోత్సహిస్తా ఉన్నది ఖానా విద్యార్థుల్లోకం కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మతత్వ విధానాలపై పోరాడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అందిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై పోరాడాలని వారు అన్నారు, సమాజ మార్పు కోసం, సంఘ విస్తరణ కోసం విద్యార్థుల ఆలోచనలను మార్చే విధంగా ఈ శిక్షణ తరగతులు ఎంతో తోడ్పాటు అందిస్తాయని వారు అన్నారు , మొదటి క్లాసు జాతీయ అంతర్జాతీయ రాజకీయ పురిస్థితులు ఎస్ ఎఫ్ ఐ మాజీ నాయకులు రాపర్తి రాజు బోధించడం జరిగింది, రెండవ క్లాస్ మతం మతోన్మాదం రచయిత ప్రజా నాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు యాదగిరి బోధించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల రమేష్,భూక్య యాకన్నా రాథోడ్ జిల్లా సహాయకార్యదర్శి బొమ్మి శెట్టి ఆర్య జిల్లా కమిటీ సభ్యులు మురళీకృష్ణ , జగన్,స్నేహ, మానస, నాయకులు ధన్వంతి , కావ్య, స్పందన,శృతి,నందిని రాకేష్ సోహెల్ శశికంథ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలి

**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 12):-** జనగామ పట్టణంలోని నాలుగో వార్డ్ హైదరాబాద్ మెయిన్ రోడ్ ప్రక్కన నిర్మిస్తున్నటువంటి అండర్ డ్రైనేజీ మరియు రోడ్డు పనులు జనగామ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. నిర్మాణంలో కాంట్రాక్టర్ అలసత్వంతో ఏడాధిగా పనులు పూర్తికాక నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి రోడ్డుకిరువైపులా ఇళ్లలోకి నీరు చేరడం వాహనదారులకు మరియు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకుల బృందం ఆ ప్రాంతాన్ని పరిశీలించి ప్రాంత ప్రజలతో మాట్లాడిన అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ అలసత్వంతో ఏడాదిగా పనులు పూర్తికాక పనులలో నాణ్యత లోపం వల్ల పనులకు ఉపయోగించే సిమెంటు ఐరన్ ఇసుక నాసిరకమైన వాడడం వలన నిర్మాణ దశలోనే తయారైందని కాంట్రాక్టర్ ఇసుకకు బదులుగా డస్ట్ వాడడం వల్ల నిర్మాణం ఎక్కువకాలం ఉండదని అదేవిధంగా తీవ్ర జాప్యంతో ఈ ప్రాంత ప్రజలకు వాహనదారులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని వెంటనే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టవలసిందిగా వేరే కాంట్రాక్టర్కు పనిలో అప్పగించి నాణ్యత ప్రామాణాలతో వెంటనే పనులు పూర్తి చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా పార్టీ తరపున హెచ్చరిస్తున్నాము గతంలో ఈ రోడ్డు డ్రైనేజీ నిర్మాణం గురించి కమిషనర్ కు మున్సిపల్ అధికారులకు అనేకసార్లు విన్నవించిన కాంట్రాక్టర్ల చేతివాటానికి మరిగి అధికారుల పర్యవేక్షణ లోపం ఉందని ఇప్పటికైనా అధికారులు కనులు తెరవాలని సదర్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని వెంటనే పనులు పూర్తి చేయాలని లేనిచో ఈ ప్రాంత ప్రజల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని బిజెపి ఆధ్వర్యంలో ఉదృతం చేస్తామని హెచ్చరించారు ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు బొమ్మకంట అనిల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి ప్రధాన కార్యదర్శి పెద్దోజు జగదీష్ మాలతి రెడ్డి సీనియర్ నాయకులు అంకుగారి శశిధర్ రెడ్డి తోకల హరీష్ సూరజ్ హరిప్రసాద్ బింగి రమేష్ కాసుల శ్రీనివాస్ శివకృష్ణ చందు పాల్గొన్నారు.



## భారీ వర్షం..పొంగిపొర్లుతున్న వాగులు

### - దేవాదుల నార్త్ కెనాల్ కు గండి





**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 12(మేజర్ న్యూస్ సూర్య):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో గురువారం రాత్రి ఎడతెరిపి లేకుండా మూడు గంటల పాటు కుండపోత వర్షం కురిసింది. దీంతో కురిసిన భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఉధృతంగా ప్రవహించిన వర్షపు నీటితో చెరువులు, కుంటలు నిండు కుండను తలపిస్తున్నాయి. భారీ వర్షానికి పలుచోట్ల కాలువలకు గండ్లు పడ్డాయి. మండలంలోని విశ్వనాథ కాలనీ సమీపంలో దేవాదుల నార్త్ కెనాల్ కు గండి పడడంతో పంట పొలాలు నీట మునిగి ఇసుకమేట వేసింది. వరి పంటలో ఇసుక మేటలు పెట్టడంతో తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గండిపడ్డ కెనాల్ కు మరమ్మత్తులు చేయాలని రైతులు కోరుతున్నారు.

## ఆరడుగుల కొండచిలువ హతం



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 12(మేజర్ న్యూస్ సూర్య):** గ్రామస్తుల చేతిలో ఆరడుగుల కొండచిలువ హతమైంది. భీమదేవరపల్లి మండలంలోని రంగయ్యపల్లి కాశ కాలనీలో శుక్రవారం పంట పొలాల్లో కొండచిలువ సంచరించడంతో గమనించిన స్థానికులు కర్రలతో దాన్ని కొట్టి చంపారు. వర్షాల నేపథ్యంలో కాలనీలోని పంట పొలాల్లో ప్రమాదకరమైన కొండచిలువ సంచరించడం స్థానికులను భయాందోళనకు గురిచేసింది.

## యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం..

### - బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బసవగాని శ్రీనివాస్ గౌడ్

**లింగాలఘన్పూర్ సెప్టెంబర్ 12 (మేజర్ న్యూస్ సూర్య) :** రైతాంగానికి యూరియా సరఫరా చేయడంలో రేవంత్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దాని ఫలితంగా పది సంవత్సరాల తర్వాత రాష్ట్ర రైతాంగం రోడ్ల మీదకు వచ్చే పరిస్థితి దాపురించిందని లింగాలగణపురం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బసవగాని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. కేంద్రంతో కొట్లాడి యూరియా తీసుకొచ్చే దమ్ము లేని అసమర్థ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కారు దాని లింగాలగణపురం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఏదునూరి వీరన్న, చౌదర్పల్లి శేఖర్, సేవెల్లి మధు , మహేష్, భాగ్యలక్ష్మి, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ భూక్యపత్తికి విప్లవ జోహార్లు

## -సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 12.** బయ్యారం మండలం వెంకట్రాంపురం గ్రామపంచాయతీ జగన తండా కు చెందిన భూక్య పత్తి నాయక్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం సాయంత్రం మృతి చెందాడు.ఆయన మృతి పట్ల సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం మండల కమిటీ విచారాన్ని వ్యక్తం చేస్తూ ఆయన మృతదేహంపై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు ఐలయ్య,మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు,గార్ల మండల కార్యదర్శి గుగులోత్ సక్రు లు పార్టీ ఎర్ర పతాకాన్ని కప్పివిప్లవ జోహార్లు అర్పించారు.బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఆంగోత్ మంగ్య,బయ్యారం మండల పార్టీ నాయకులు రామచంద్ర మురళి,తోకల వెంకన్న,ధారావత్ మంగీలాల్ పూలమాలవేసి నివాళులర్పించారు.కామ్రేడ్ భూక్య పత్తి పేద రైతుగా జీవిస్తూ కామ్రేడ్ దొరన్న నాయకత్వంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలో సభ్యునిగా చేరి ఈ ప్రాంతంలో జరిగిన వ్యవసాయ కూలీల రేట్ల పెంపుదలకై,తునికాకు రేటు పెరుగుదలకై,పోడు భూముల పట్టాల కోసం,వడ్డీ నాగుల దోపిడికి వ్యతిరేకంగా జరిగిన అనేక ప్రజా పోరాటాల్లో క్రియాశీలకంగా పాల్గొన్నారు.పార్టీ తరఫున బయ్యారం ఉమ్మడి గ్రామం పంచాయతీ వార్డు మెంబర్ గా ఎన్నికై 10 సంవత్సరాలపాటు నిస్వార్థంగా నిజాయితీగా పనిచేశాడు.తన తండాలో మంచి నీటిసమస్యను, కరెంటు సమస్యను, రోడ్లసమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని సాధించేంతవరకు అధికారులతో మాట్లాడుతూ పట్టుదలతో పనిచేశాడనీ,పార్టీ పట్ల అత్యంత విశ్వాసంతో పనిచేసిన కామ్రేడ్ భూక్యపత్తికి విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి బంధుమిత్రులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలుపుతున్నాం.ఈ సంతాప కార్యక్రమంలో ఇస్లావత్ భీమ్లా, గుగులోతు నర్సింగ్,భుక్యబాసింగ్, పాల్తియా బద్రు,నిమ్మరమైన సహదేవ్,గుగులోతు మోహన్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# యూరియా పంపిణీని తనిఖీ చేసిన కలెక్టర్



## - జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**డోర్నకల్ సెప్టెంబర్ 12: మేజర్ న్యూస్ (సూర్య)** శుక్రవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలోని డోర్నకల్ మండలంలో కొనసాగుతున్న యూరియా సరఫరా ప్రక్రియ,కేజీబివి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ లను అకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లాలో కొనసాగుతున్న యూరియా పంపిణీ సరఫరా కార్యక్రమాన్ని ప్రతి ఒక్క అధికారి అంకితభావంతో పనిచేస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ప్రణాళిక ప్రకారం యూరియా సరఫరా చేస్తూ వచ్చే యూరియాకు సంబంధించి ముందస్తు సమాచారం ఇస్తూ పూర్తిస్థాయిలో జిల్లా యంత్రాంగం నిమగ్నమై ఉన్నారని, ఈ రోజు డోర్నకల్ మండలం గొల్లచర్ల ప్రాథమిక సహకార సొసైటీ లో (333) బస్తాల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.కేంద్రాల వద్ద రైతులకు త్రాగునీరు, టెంట్లు,సౌకర్యాలు కల్పించడం జరిగిందనిఅన్నారు డోర్నకల్,



కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేసి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను వారిని అడిగి తెలుసుకున్నారు సీజనల్ వ్యాధులు వస్తున్న నేపథ్యంలో సబ్ సెంటర్ పరిధిలో సిద్ధంగా ఉండాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని మాత శిశు మరణాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు ఇన్ పేషెంట్,ఔట్ పేషెంట్, సిబ్బంది హాజరు వివరాల రిజిస్టర్ లను తనిఖీ చేశారు.పాఠశాలలు, హాస్పిటల్స్ పరిసరాలను ఎప్పటికప్పుడు సానిటేషన్ నిర్వహిస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్, లపై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, రైతులకు యూరియా పంపిణీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం నుండి వచ్చే యూరియాను పోలీస్, వ్యవసాయ సహకార అన్ని విభాగాల సిబ్బందితో కలిసి పారదర్శకంగా వేగంగా సరఫరా చేయడం జరుగుతుందని రైతులు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు పడవద్దని ఆయన సూచించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ప్రత్యేక అధికారులు డిపిఓ హరిప్రసాద్, నరసింహ మూర్తి, స్థానిక తహసీల్దారు ఇమ్మానియేల్, ఎంపీడీవో శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారులు రామారావు,మురళీ పాల్గొన్నారు





# ప్రత్యేక అధికారిగా శ్రీమన్నారాయణ రెడ్డి బాధ్యతలు



**మరిపెడ,సెప్టెంబర్ 12,మేజర్ న్యూస్(సూర్య):** మరిపెడ మండల ప్రత్యేక అధికారిగా శ్రీమన్నారాయణ రెడ్డి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మరిపెడ ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి సన్మానించి పూల బొకే అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ భీమా నాయక్,సీనియర్ అసిస్టెంట్ జయ,జూనియర్ అసిస్టెంట్ రమేశ్ బాబు,సౌజన్య, టైపిస్టు అరుణ,టీఏలు నెహ్రూ,సంతోశ్,కంప్యూటర్ ఆపరేటర్లు ఉమా,మునీర్, చైతన్య,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ గ్రామపంచాయతీలకు జిపిఓ అధికారుల నియామకం

## - తహసిల్దార్ చందా నరేష్



**నెల్లికుదురుసెప్టెంబర్ 12 మేజర్ న్యూస్(సూర్య)** మండలంలోని రెవెన్యూ గ్రామ పంచాయతీలకు మండల పరిధిలో క్రింది అధికారులను గ్రామ పాలనాధికారులుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత గ్రామాలకు కేటాయించారనితాసిల్దార్ చందా నరేష్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో నూతనంగా నియమితులైన జిపిఓలతో ఏర్పాటు చేసిన సమావేశంలో తహసిల్దార్ చందా నరేష్ మాట్లాడుతూ మేచరాజుపల్లి గ్రామానికి ధారవత్ గోపీసింగ్, ఎర్రబెల్లిగూడెం, రామానుజపురం గ్రామానికి పులుగుజ్జ మధుసూదన్, బ్రాహ్మణకొత్తపల్లి గ్రామానికి అరిగె సందీప్,కాచికల్ గ్రామానికి నారబోయిన వెంకటరమణ,నైనాల గ్రామానికి మురళిఆనిరెడ్డి, నెల్లికుదురు గ్రామానికి గంగినేని ఉప్పలయ్య, రాజులకొత్తపల్లి గ్రామానికి పేసరురమేష్, ఆలేరు గ్రామానికిజనార్ధన్ మునరి,నరసింహులగూడెం గ్రామానికి కుంట నవీన్,వావిలాల గ్రామానికి లకావత్ దివ్య భారతి,శ్రీరామగిరి గ్రామానికి గుమ్మడి విజయ్,మధనతుర్థి గ్రామానికి మండల బిక్షపతి, మునిగలవీడు గ్రామానికి షేక్ అఫ్జల్,రావిరాల గ్రామానికి వెలిశాల ఉపేంద్రలను గ్రామ పాలనాధికారులుగా నియమించడమైనది అన్నారు.పై అధికారులందరూ తమకు కేటాయించిన గ్రామాలలో పారదర్శకంగా, సమర్థవంతంగా గ్రామపాలన సేవలను అందించడానికి కట్టుబడి వ్యవహరించాలని అన్నారు.

# ఉప రాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేసిన రాధాకృష్ణన్ కు శుభాకాంక్షలు

## - బీజేపీ మండల కార్యదర్శి, తుమ్మల శ్రీనివాస్



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 12.** భారతదేశ ఉపరాష్ట్రపతిగా ఎన్నికై శుక్రవారం ప్రమాణస్వీకారం చేసిన సిపి.రాధాకృష్ణన్ కు బయ్యారం మండల బీజేపీ పార్టీ కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు.సిపి రాధాకృష్ణన్ 1957 లో తమిళనాడులో జన్మించారు.16 ఏళ్ల వయసు నుంచే ఆర్ఎస్ఎస్, జన్ సంఘ్ల సంఘాలలో పని చేస్తు 1998-99 సంవత్సరంలో కోయంబత్తూరు నుంచి బిజెపి పార్టీ తరఫున ఎంపీగా గెలుపొందారు. 2004లో,2014,2019లో ఎంపీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు.2004-07 వరకు తమిళనాడు బీజేపీ పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు.2023లో జార?ండ్ గవర్నర్ గా ఎంపికయ్యారు. 2024 లో తెలంగాణ గవర్నర్ గా అదనపు బాధ్యతలు స్వీకరించారు.2024 జులైలో మహారాష్ట్ర గవర్నర్ గా ఎన్నికయ్యారు.సిపి రాధాకృష్ణన్ కు ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉంది.ప్రధాని నరేంద్ర మోడీ బీసీ సామాజిక వర్గానికి చెందిన సిపి రాధాకృష్ణన్ నీతి, నిజాయితీ, నిబద్ధతకు, మారుపేరు లాంటి వ్యక్తి అని గమనించి బిజెపి పార్టీ ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా బిజెపి పార్టీ ప్రకటించడం చాలా సంతోషకరం. ఎలాంటి సమస్యలైనా సామరస్యంగా, అలవోకుగా పరిష్కారం చేసే నైపుణ్యం ఉన్నవ్యక్తి గా పేరుపొందరు.బిజెపి పార్టీ గుర్తించి ఉపరాష్ట్రపతిగా అభ్యర్థిని ప్రకటించడం చాలా సంతోషకరమని అన్ని అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అత్యధిక ఓట్లతో సిపి రాధాకృష్ణన్ గెలవడం సంతోషకరమన్నారు.

# జనగామ కు శాపంగా మారిన స్థానికేతర నాయకులు

## - యాసారపు కరుణాకర్



**ఖజనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 12):-** జనగామ హుస్నాబాద్ రహదారిలో గానుగుపహడ్ వద్ద తాత్కాలిక రోడ్డు కొట్టుకుపోయినది. రోడ్డు ను పరిశీలించిన గానుగుపహడ్ చిటకోడూరు బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్ మాట్లాడుతూ స్థానికేతరులు జనగామ ఎంఎల్ఏ గా గెలవడం,పోటీ చేయడం వల్ల జనగామ ను పట్టించుకోవడం లేదు అని గానుగుపహడ్ చిటకోడూర్ బ్రిడ్జి లు నిర్మించాలని సాధన సమితి ఆధ్వర్యంలో జనగామ కలెక్టర్ కార్యాలయం వద్ద 21 రోజు రిలే నిరాహారదీక్షలు చేసిన పట్టించుకోలేదని గత రెండు సంవత్సరాల నుండి కలెక్టర్, ఎంఎల్ఏ,ఎంపీ, డిసిసి అధ్యక్షుడు,మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చాము అని రెండు నెలల వ్యవధిలో రెండు ప్రమాదాలు జరిగినా కలెక్టర్,ఎంఎల్ఏ, డిసిసి అధ్యక్షుల కు సోయి లేదని విమర్శించారు. దడిగే సందీప్ మాట్లాడుతూ ఇప్పటికీ అయినా బ్రిడ్జి ల నిర్మాణం పూర్తి చేయకుంటే మరొక ఉద్యమానికి స్వీకారం చుడుతాము అని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో అర్జున్ పుట్టల,భూక్యా రాజు,రమేష్ తదితరులు పాల్గొన్నారు

# రుద్ర సేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు చేయూత



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 12.** మండలం ఉప్పలపాడు గ్రామ పంచాయతీ జనార్ధనపురం గ్రామానికి చెందిన రుద్ర సేవా సమితి, రుద్ర ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలు బయ్యారం మండల వ్యాప్తంగా విస్తరిస్తున్నారు.జనార్ధన పురం గ్రామానికి చెందిన సింగు పూలమ్మ ఆరోగ్య పరమైన సమస్యలతో బాధపడుతున్నట్లు తెలుసుకున్న రుద్ర సేవా సమితి,రుద్ర ఫ్రెండ్స్ యూత్ తరుపున ఆ కుటుంబానికి చెయూతనందిస్తూ వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం శుక్రవారం అందించారు.ఈ కార్యక్రమంలో సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి కూలిన ఇల్లు



**బచ్చన్నపేట సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య)** బచ్చన్నపేట మండలంలోని కట్కూరు గ్రామంలో అకాల వర్షానికి కూలినా ఇల్లు రుద్రాక్ష యాదగిరి, బాలలక్ష్మి ఇల్లు కూలిపోయింది సందర్భంలో ఇంట్లో వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదని తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లు కూలిపోవడంతో పూర్తి నిరాశ్రయులైనమని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబం అవడం వల్ల తలదాచుకున్న ఇల్లు కూలిపోవడంతో తమన ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. కూలిన ఇల్లును పలు పార్టీ నాయకులు సందర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చారు. సమాచారం తెలుసుకున్న మండల రెవెన్యూ అధికారి పరిశీలించి నివేదిక ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు.

# కొత్తకొండ సుభాష్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన గౌడ సంఘం నాయకులు



**హసన్పర్తి, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ (సూర్య).** హాసన్ పర్తి మండలం జయగిరి గ్రామం లో హాసన్ పర్తి మాజీ జడ్పీటీసీ,గౌడ సంఘం నాయకులు కొత్తకొండ సుభాష్ గౌడ్ మాతృమూర్తి కీ. శే. ఉపేంద్ర ఇటీవల మృతి చెందింది. శుక్రవారం గౌడ సంఘం నాయకులు చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, గౌడ సంఘం నాయకులు పట్టాపురం ఏకాంతం గౌడ్, శ్రీపతి గోపి గౌడ్, పులి మోహన్ గౌడ్, కోలా ప్రతాప్ గౌడ్, సమ్మయ్య, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ కు అంతరాయం

## - ఏడీఈ మచ్చ ఐలయ్య

**కేసముద్రం,సెప్టెంబర్ 12:** కేసముద్రం సబ్ స్టేషన్ పరిధిలోని కేసముద్రం మున్సిపాలిటీలో ఈనెల 13వ తేదీన ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగునని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మచ్చ ఐలయ్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.రోడ్డు విస్తరణలో భాగంగా ఆర్ అండ్ బి శాఖ వారు చెట్లు కొట్టడానికి, సబ్ స్టేషన్ లో మొత్తం రెన్నోవేషన్ అండ్ మరమ్మత్తుల కొరకు, కేసముద్రం లోని ట్రాన్స్ఫార్మర్ ల దగ్గర ఏబీ స్విచులు రిపేర్, కేసముద్రం మండల పరిధిలో ప్రమాద భరితంగా ఉన్న లైన్లలో మిడిల్ పోల్స్ వేయటం, కేబుల్ వైర్ ఉన్న పోల్ పై నుండి కేబుల్ వైర్ అవసరం ఉన్నంత ఉంచి మిగతావి తీసివేస్తున్నం దున విద్యుత్ అంతరాయం కలుగునని, కేసముద్రం సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు అందరూ విషయాన్ని గమనించాలని ఏడీఈ మచ్చ ఐలయ్య తెలిపారు.

# బిజెపి ఆధ్వర్యంలో సేవాపక్షం కార్యశాల



**తరిగొప్పుల సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య** భారతీయ జనతా పార్టీ తరిగొప్పుల మండలంలో మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున స్థానిక భక్త మార్కండేయ దేవస్థానం వద్ద నరేంద్ర మోడీ జన్మదినం వస్తున్న సందర్భంగా సేవాపక్షం కార్యక్రమానికి కార్యశాల నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవా పక్షం జిల్లా కో కన్వీనర్ ఈర్ల నవీన్ కుమార్ విచ్చేసి వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు పక్షం రోజులపాటు రాష్ట్ర పార్టీ ఇచ్చిన వివిధ సేవా కార్యక్రమాలు మండల కేంద్రంలో ,గ్రామాలలో నిర్వహించి విజయవంతం చేయాలని సెప్టెంబర్ 17 నాడు జనగామ జిల్లా కేంద్రంలో నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని దాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు అదేవిధంగా ఈ రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల రైతులు యూరియా లభించక అవస్థలు పడుతున్నారని గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదని ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ఎలక్షన్లు నిర్వహించడం లేదని ప్రభుత్వానికి ప్రజలపై చిత్తశుద్ధి లేదని అన్నారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎడెల్లి రామ్ నర్సింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రామ్ బ్రహ్మాచారి కొన్ని రాజు, మండల ఉపాధ్యక్షుడు తలకొక్కుల శ్రీనివాస్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు మూడవత్ రాజు నాయక్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు రాజు యాదవ్, బూత్ అధ్యక్షులు జీల సతీష్ యాదవ్ , అనిల్ నాయక్ ,కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న బోధన దిశగా గణిత ఉపాధ్యాయులు



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 12(మేజర్ న్యూస్ సూర్య):** విద్యార్థికి ఏ విధంగా పాఠం చెబితే ఆసక్తిగా వింటాడు, అవగాహన చేసుకుంటాడు అనే అంశాలపై గణిత ఉపాధ్యాయులు దృష్టి సారించారు. ఆ క్రమంలో భీమదేవరపల్లి మండలంలోని గట్లనర్సింగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కాంప్లెక్స్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాలకు చెందిన గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానంతో కూడిన మెరుగైన విద్యా బోధన, విద్యార్థుల్లో చదవడం, రాయడంతో పాటు గణిత చతుర్విధ అంశాల్లో సామర్థ్యాలు సాధించేలా మెలకువలు, పాఠ్యాంశాల బోధన విధానాన్ని ఉపాధ్యాయులు తెలుసుకున్నారు. విద్యార్థుల్లో గణిత అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు రమేష్, ఆర్ పి లు ఆచరిత, స్టాలిన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# వైష్ణవి పాఠశాలలో హిందీ భాషాదినోత్సవం



**జనగామ టౌను సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య** దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 14న హిందీ భాషా దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంలో సెప్టెంబర్ 14న ఆదివారం రావడం వలన విద్యార్థులకు సెలవు దినం కావడంతో వైష్ణవి పాఠశాల యాజమాన్యం ఈ రోజు అనగా శుక్రవారం పాఠశాలలో హిందీ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం కోసం హిందీ దివస్ జరిపించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేంద్రనాథ్ మాట్లాడుతూ మన జాతీయ భాష హిందీ ప్రస్తుత కాలంలో హిందీ నేర్చుకోవడం చాలా అవసరం అధికారిక భాషగా హిందీ దేవా నాగరికల్పి నుంచి రూపొందించబడిందని విద్యార్థులకు తెలియజేస్తూ హిందీ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల హిందీ బోధన ఉపాధ్యాయులు విద్యార్థులకు హిందీ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వైష్ణవి స్కూల్ యాజమాన్యం శ్రీవిద్య మేడం శ్రీధర్ మరియు ఏజీఎం పద్మాకర్ కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు డీన్సంతోష్ సి ఇంచార్జ్ సాధన మేడం పాల్గొనడం జరిగింది

# ఉప్పొంగుతున్న కటాక్షపూర్ చెరువు మత్తడి

- బ్రిడ్జి సాంక్షన్ చేసి సకాలంలో నిర్మించాలి
- 163 జాతీయ రహదారి పైన కిలోమీటర్ మేర ఆగిపోయిన వాహనాలు
- గత పూర్వకాలం నుండి వర్షాలు కురిసినప్పుడల్లా వాహనాలకు అంతరాయం
- అనేకసార్లు ప్రమాదాలు కూడా జరిగి వాహనాలు కొట్టుకుపోయినాయి.

**ఆత్మకూరు సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్ (సూర్య):** శుక్రవారం ఆత్మకూరు మండలంలోని కటాక్షపూర్ లో గురువారం కురిసిన భారీ వర్షాలకు చెరువు నిండి మత్తడి జాతీయ రహదారి 163 రోడ్డు మీద నుండి వలుగు బారుచున్నది. లారీలు బస్సులు కార్లు మొదలగు వాహనాలకు అంతరాయం ఏర్పడి కిలోమీటర్ మేరా వాహనాలు నిలిచిపోయినవి గత పూర్వకాలం నుండి వర్షాకాలం వచ్చిందంటే ప్రతి సంవత్సరం ఇదే రీతిగా వాహనాలకు రాకపోకలకు అంతరాయం కలుగుతుందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు బ్రిడ్జి సాంక్షన్ చేసి సకాలంలో నిర్మించాలని 40 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నామంటున్నారు.



# సీజన్ వ్యాధులపై ముందస్తు జాగ్రత్త లు పాటించాలి

## - మండల వైధ్యాదికారి డాక్టర్ హరిక్రిష్ణ

**కొడకండ్ల,సెప్టెంబర్12 మేజర్ న్యూస(సూర్య)** సీజన్ వ్యాధులు రాకుండా ప్రజలు ముందస్తు జాగ్రత్త లు పాటించాలని కొడకండ్ల మండల వైధ్యాదికారీ డాక్టర్ హరికృష్ణ తెలిపారు. శు క్రవారం మండలం లోని కస్తూరిబా గురుకుల పారశాలలో, రామవరం, మొండ్రాయి, గ్రామాలలో నిర్వహించిన వైద్యశిబిరాలను ఆయన పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడు తూ మండలం లోని అన్ని గ్రామ లో వైధ్యశిభిరాలను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిర్వహించడం జరుగుతుందినీ, వ్యాధి గ్రహస్తులకుఅవసరంమైన మాత్రలను అందచేస్తున్నామనీ ఆయన తెలిపారు, ప్రజలు తీసుకొనే ఆహరం ను ఎప్పటికి అప్పుడే వండు




కోనీ, తినాలని, త్రాగు నీరు వేడిచేసి, త్రాగాలనీ ఇంట్లో పరిశుభ్రత పాటీంచాలనీ, దానితోపాటు గ్రామ పరిపాలన అదికారు, మురికి కాల్వలను, కాళీ ప్రదేశాలో ఉన్న చెత్త చేదారాలను తొలిగించాలనీ, ప్రస్థంతం మండలం లో డెంగ్యూ, మలేరియా, వ్యాధుల కేసులు నమోదు కాలేదని,ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వైధ్య సిబ్బందిలు పాల్గొన్నారు.

# బస్సు సౌకర్యం కల్పించాలంటూ గ్రామస్తుల ధర్నా

**కమలాపూర్ సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య :-** కమలాపూర్ మండలం మాదన్నపేట గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలంటూ గ్రామస్తులంతా కలిసి రోడ్డు పై ధర్నా చేపట్టారు. చదువుకోవడానికి పట్టణానికి వెళ్ళాలి అన్న,దూర ప్రయాణాలకు వెళ్ళాలి అన్న సమయానికి బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు ఎదుర వుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు కంటాత్మకూర్ వాగు వాహనాలను దాటనివ్వకపోవడం తో మాదన్నపేట మీదుగా



బస్సులు నడిపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. మా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించేంత వరకు ధర్నా విరమించబోమని భీష్మిం



చుకుని కూర్చున్నారు. విషయం తెలుసుకున్న కమలాపూర్ ఎస్సై మధు అక్కడకు చేరుకొని గ్రామస్తులతో మాట్లాడారు. వెంటనే పరకాల ఆర్టీసీ అధికారులకు ఫోన్ చేసి గ్రామస్తులతో మాట్లడిపించారు. వారం రోజుల్లో బస్సు సౌకర్యం కల్పిస్తామని ఆర్టీసీ అధికారులు హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేకల పద్మ, మహిళా సంఘం సి.ఏ లు పల్లె రమాదేవి,రజిత బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కత్తి రమేష్, రాజ్‌మహమ్మద్, రాధ, సుగుణ, స్వప్న,రాజమ్మ, మాలతి గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం



**కమలాపూర్ సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య :-** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం శనిగరం విద్యుత్ సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ కారణంగా, 33 కెవి పెద్ద లైన్ లో కరెంటు తీగలకు అంతరాయం కలిగిస్తున్న చెట్లను కొట్టే కార్యక్రమం ఉన్నందున సబ్ స్టేషన్ పరిధిలోని శనిగరం, గోపాల్ పూర్, నేరెళ్ల, లక్ష్మీపురం గ్రామాలకు, గూనిపర్తి సబ్ స్టేషన్ పరిధిలోని గూనిపర్తి, శ్రీరాములపల్లి, అంబాల గ్రామాలకు ఈ రెండవ శనివారం రోజున ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ వినియోగదారులంతా ఇట్టి విషయాన్ని గమనించి సహకరించగలరని కమలాపూర్ విద్యుత్ శాఖ ఏఈ రాములు ఓ ప్రకటనలో తెలిపారు.

# కానిస్టేబుల్ అలీమ్‌ను అభినందించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్..



**కేసముద్రం, సెప్టెంబర్ 12:** పోలీస్ అంటే ఆపదలో ఉన్నవారికి ముందు వెనక ఆలోచించకుండా ఆపన్న హస్తం అందించడమే లక్ష్యమని, ఆ లక్ష్యాన్ని అక్షర సత్యం చేశావు అలీమ్ అంటూ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ కానిస్టేబుల్ అలీమ్ ను శాలువాతో సత్కరించి ప్రశంసలతో ముంచేస్తారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వల, ఉప్పరపల్లి గ్రామాలకు వరంగల్ నుండి గురువారం యూరియా తీసుకువస్తూ లారీ డ్రైవర్ నడపలేని స్థితిలో ఉండగా, కానిస్టేబుల్ అలీమ్ డ్రైవర్ గా మారి యూరియాను గమ్యస్థానం చేర్చిన నేపథ్యంలో శుక్రవారం జిల్లా ఎస్పీ కల్వల గ్రామంలో యూరియా పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి వచ్చిన సందర్భంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అలీమ్ ను చూసి వెంటనే దగ్గరికి పిలిచి శాలువాతో సత్కరించారు.ఎస్పీ వెంట ఎస్సై మురళీధర్ రాజ్ ఉన్నారు. కేసముద్రం మండలంలో రైతులకు యూరియా పంపిణీ సాఫీగా జరుగుతుండ డంతో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ సంతృప్తి వ్యక్తం చేశారు.

# మాదక ద్రవ్య దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన



**కేసముద్రం,సెప్టెంబర్ 12:** కేసముద్రం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని విద్యార్థులకు ఎస్ఐ పి. నరేష్ డ్రగ్స్,గంజాయి, మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పి. నరేష్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, చదువుపై దృష్టి సారించి,లక్ష్యాన్ని సాధించి, ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. విద్యార్థులు అత్యవసర సమయంలో 100 ను ఉపయోగించుకోవాలని ఎస్ ఐ నరేష్ తెలిపారు. కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెడికవర్ హాస్పిటల్, వరంగల్‌లో ఆధునిక రిహాబిలిటేషన్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి





**వరంగల్, సెప్టెంబర్ 12,** మెడికవర్ హాస్పిటల్, వరంగల్‌లో అత్యాధునిక రిహాబిలిటేషన్ సెంటర్‌ను హనుమకొండ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇలాంటి ఆధునిక సౌకర్యాలు వరంగల్‌లో అందుబాటులో ఉండటం వల్ల ఇకపై పేషెంట్లు మెట్రో నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే నాణ్యమైన రిహాబిలిటేషన్ సేవలు పొందగలరని పేర్కొన్నారు. ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే పేషెంట్లను పరామర్శించి, మెడికవర్ వైద్యులు అందిస్తున్న అంకితభావ సేవలను అభినందించారు. ఈ సందర్భంగా రిహాబిలిటేషన్ సెంటర్ హెడ్ నమ్రత మాట్లాడుతూ వరంగల్ ప్రజలకు ప్రపంచ స్థాయి రిహాబిలిటేషన్ సేవలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. డాక్టర్ షఫీ (కార్డియాలజిస్ట్), డాక్టర్ కస్తూరి ప్రమీల (గైనకాలజిస్ట్), డాక్టర్ దీపక్ (క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్) లు మాట్లాడుతూ, సెంటర్‌లో లభ్యమయ్యే ఆధునిక ఫిజియోథెరపీ, కార్డియాక్ కేర్, న్యూరో కేర్, పోస్ట్-సర్జికల్ కేర్ వంటి సౌకర్యాల వివరాలు తెలిపారు. ఆసుపత్రి విజన్ సేవలు వరంగల్ నగరంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన చికిత్స అందించాలనే లక్ష్యంతో మెడికవర్ హాస్పిటల్ ఈ రిహాబిలిటేషన్ సెంటర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సెంటర్‌లో అనుభవజ్ఞులైన వైద్యులు, ఫిజియోథెరపిస్టులు, 24 గంటల నర్సింగ్ సేవలు లభిస్తాయని పేర్కొన్నారు. కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్, న్యూరాలజీ, న్యూరోసర్జరీ, పుల్మనాలజీ, యూరాలజీ, పీడియాట్రిక్స్, ఆంకాలజీ, ప్యాలియేటివ్ కేర్ వంటి విభాగాల్లో రిహాబిలిటేషన్ ప్రాధాన్యతను వైద్యులు వివరించారు. ఈ సేవలు రోగుల రికవరీని వేగవంతం చేయడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి దోహదపడుతాయని తెలిపారు. హోం హెల్త్‌కేర్ సేవలు ప్రారంభించడమే కాకుండా అదనంగా, మెడికవర్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ హోం హెల్త్‌కేర్ సేవలను కూడా ప్రారంభించినట్లు తెలిపారు. దీని ద్వారా పేషెంట్లు తమ ఇళ్లలోనే ల్యాబ్ సేవలు, ఫిజియోథెరపీ, నర్సింగ్, డాక్టర్ కన్సల్టేషన్‌లను సేవలను పొందవచ్చునని పేర్కొన్నారు.



# డెవలప్మెంట్ చార్జీల పేరుతో విద్యుత్ అధికారులు ప్రజలను పీడిస్తున్నారు

- విద్యుత్ అధికారులు వినియోగదారులతో బాధ్యతాయుతంగా మెలగాలి
- బీఆర్ఎస్ జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి

దేవరుప్పుల సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లాలోని గ్రామాలలో ఒకవైపు వర్షాలు మరొకవైపు పంట నష్టం మరొకవైపు విద్యుత్ శాఖ అధికారుల అత్యుత్సాహం డెవలప్మెంట్ చార్జెస్ పేరుతో ఆయా గ్రామాల్లో 1కేవీ 2కేవీ 5కేవీ పేరుతో ప్రజల నుండి ముక్కు పిండి విద్యుత్ చార్జీలు వసూలు చేస్తూ ప్రజలను దోపిడీ చేస్తున్నారని బీఆర్ఎస్ జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి మండిపడ్డారు. విద్యుత్ అధికారులు గత 10 ఏళ్లుగా గ్రామాలలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లు విద్యుత్ స్తంభాలు కొత్తగా ఏర్పాటు చేయాల్సిన బాధ్యత మరిచి మండల కేంద్రాల్లో ఏసీ రూముల్లో కూర్చొని ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపెతందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఒక ట్రాన్స్ ఫార్మర్ గ్రామాల్లో చెడిపోతే బాగు చేయాలంటే 15 రోజులు సమయం తీసుకునే విద్యుత్ అధికారులు గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించకుండా ట్రాన్స్ ఫార్మర్ లు విద్యుత్ సరఫరా అనుకూలంగా పెంచకుండా ప్రజలపై అధిక లోడ్ పేరుతో ఆర్థిక భారాన్ని గ్రామాలలో ఉన్న రైతులపై చిన్న చిన్న వ్యాపారస్తులపై మోపుతున్నారని, ఒక ఇంటి సరఫరాకు ఎంత కరెంటు బిల్లు అవసరం ఉంటుందో ఏలాంటి ప్రామాణికం కానీ, నిర్ధారణ కానీ లేకుండా మీటర్ల మీద అధిక లోడు పేరుతో గ్రామాల్లో ఉండే రైతులను ప్రజలను ఇబ్బంది చేసే ప్రయత్నం ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు అలసత్వం వీడి గ్రామాలలో ఇంటి ఇంటి సర్వే చేసి విద్యుత్ లోడు నిర్ధారణ పరికరాలు సమకూర్చుకొని ఏ ఇంటికి ఎంత లోడ్ ఉందో నిర్ధారణ చేసుకున్న తర్వాత డెవలప్మెంట్ చార్జెస్ వసూలు చేస్తే బాగుంటుందని, నిబంధనలకు విరుద్ధంగా కేవలం డబ్బు వసూలే ధ్యేయంగా ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం శోచనీయమని, అధికారులు గ్రామాలలోకి రాకుండా ఆఫీసులలో కూర్చొని ఇంటివారిగా నిర్ధారణ చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడి ప్రతి గ్రామంలో సర్వే చేసి దానికి అనుగుణంగా ఏ గ్రామంలో ఎన్ని ట్రాన్స్ ఫార్మర్ లు అవసరం పడతాయి ఎంత లోడ్ ఉంది అనేది నిర్ధారించాలని విద్యుత్ అధికారులు నిద్ర మత్తు నుండి మేల్కొని కనీసం తీసుకుంటున్న జీతానికి అనుకూలంగా పనిచేస్తే ప్రజలు సంతోషిస్తారని అది కాకుండా ఇష్టం వచ్చినట్లు ప్రజల మీద భారం మోపి పై అధికారులు మెప్పు కొరకు ప్రాకులాడడం సరైంది కాదని ప్రతి పనికి డబ్బులు తీసుకునే అధికారులు గ్రామాలలో విధులను మరచి గ్రామాలలో ట్రాన్స్ ఫార్మర్ అవసరం విద్యుత్ లైన్లు అవసరం ఉందని చెప్పినా కూడా స్పందించని అధికారులు ప్రజల మీద భారం మోపుతామంటే ఊరుకోమని హెచ్చరిస్తున్నామని ఇది సరిపోదు అన్నట్టు విద్యుత్ విజిలెన్స్ అధికారులు పేరుతో గ్రామాల్లోకి వచ్చి ఇందిరమ్మ ఇండ్లల్లకు వెళ్లి ఫైన్ ల పేరుతో గ్రామాల్లో ఉన్న ప్రజలపై కేవలం వసూలే ధ్యేయంగా పనిచేస్తున్న అధికారులు, ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తే ప్రజలకు విద్యుత్ శాఖకు మేలు చేసిన వాళ్ళు అవుతారని ఇప్పటికైనా పై అధికారులు మేల్కొని విద్యుత్ అధికారులను 24 గంటలు గ్రామాల్లో ఉండేటట్లు చూడాలని గ్రామాల్లో ఉన్న విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని లేనిచో పెద్ద విమర్శలు ఎదుర్కోవలసి వస్తుందని మనవి చేస్తూ విద్యుత్ అధికారులను బాధ్యతగా ప్రజలతో మెలగాలని సూచిస్తున్నామని అల్లం ప్రదీప్ రెడ్డి అన్నారు.



## ఈనెల 16, 17 తేదీలలో సిద్ధార్థ హై స్కూల్లో జోనల్ ఎస్ జిఎఫ్ఐ క్రీడలు

**: ఎస్ జి ఎఫ్ ఐ జోనల్ సెక్రెటరీ వీరగోని స్వప్న**

చెన్నారావుపేట సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య... చెన్నారావు పేట మరియు నెక్కొండ మండలాల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్ ఐ) జోనల్ స్థాయి క్రీడలు చెన్నారావుపేటలోని సిద్ధార్థ హైస్కూల్లో ఈనెల 16, 17 తేదీలలో నిర్వహిస్తున్నామని ఎస్ జి ఎఫ్ ఐ జోనల్ సెక్రెటరీ వీరగోని స్వప్న ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ అండర్ 14 మరియు అండర్ 17 బాల బాలికల క్రీడా పోటీలు మరియు ఎంపికలు నిర్వహిస్తున్నందున రెండు మండలాల పరిధిలోని వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులను తప్పనిసరిగా పాల్గొనేలా చొరవ తీసుకోవాలని కోరారు. ప్రారంభ కార్యక్రమం 16వ తేదీ ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నామని వీరగోని స్వప్న తెలిపారు. ఇతర వివరాలకు 9493437293 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో వ్యక్తి మృతి



దామెర:సూర్య(మేజర్ న్యూస్) మండలం లోని డిస్నీల్యాండ్ స్కూల్ లో మాదారం గ్రామానికి చెందిన ఫైండ్ల సూరయ్య అను వ్యక్తి వాచ్మెన్ గా పనిచేస్తూ, గురువారం రోజున తన చిన్న కూతురు ఊరు అయిన రామచంద్రాపురం గ్రామానికి వెళ్లి తిరిగి వస్తూ రాత్రి సమయం లో తను ప్రయాణం చేస్తున్న బస్సు దిగి స్కూల్ దగ్గరికి వచ్చి రోడ్డు క్రాస్ చేస్తుండగా ఏదో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడం తో ఫైండ్ల సూరయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కోడలైన ఫైండ్ల సంధ్య ఈరోజు ఇచ్చిన దరఖాస్తు మేరకు దామెర ఎస్ ఐ కొంక అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## యువతి అదృశ్యం



గార్ల సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ ( సూర్య ) యువతి అదృశ్యమైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్ ఐ రియాజ్ పాషా తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని గుంపెల్లగూడెం గ్రామానికి చెందిన ఎద్దు హర్షిత (19) ఇటీవల ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఇంటి వద్ద ఉంటుందని ఈనెల పదోవ తారీకున ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి ఎక్కడికో వెళ్లిపోయిందని చుట్టుప్రక్కల అలాగే స్నేహితులు బంధువుల ఇండ్ల లో వెతికిన ఆచూకీ తెలియకపోవడంతో హర్షిత తల్లి ఎద్దు నీరజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.

# విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు



దేవరుప్పుల సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవితేజ అన్నారు. శుక్రవారం పి.హెచ్.సి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి విద్యార్థికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా డాక్టర్ రవితేజ మాట్లాడుతూ వర్షాలు కురుస్తుండడంతో పరిశుభ్రత లోపించి సీజనల్ వ్యాధుల బారిన పడే అవకాశాలు ఉంటాయన్నారు. తప్పనిసరిగా పరిశుభ్రతను పాటించాలని సూచించారు. వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ వైద్య శిబిరంలో హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ ఏఎన్ఎం వసంత ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ ఉపాధ్యాయులు ఆశ వర్కర్ జ్యోతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అందించడంలో పూర్తిగా విఫలం

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

దేవరుప్పుల సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య): రైతులకు యూరియా సరఫరాలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. శుక్రవారం కోలుకొండలో రైతులు మాజీ మంత్రి ఎర్రబెల్లి వాహనం ఆపి తమ గోడును వినిపించగా వెంటనే స్పందించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ యూరియా కొనుగోలు కేంద్రానికి వెళ్లి సంబంధిత అధికారులతో మాట్లాడి రైతుల బాధలు తెలియజేసి తక్షణమే యూరియా అందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ రైతాంగానికి సకాలంలో ఎరువులు అందించకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. అధికారంలోకి రాకముందు రైతే రాజు, రైతు లేనిదే రాజ్యము లేదని గొప్ప గొప్ప ప్రగల్భాలు పలికారని, అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు తుంగలో తొక్కరన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ సమస్యలపై దృష్టి సారించి రైతుల డిమాండ్లను తక్షణమే పరిష్కారము చేయాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి ఎర్రబెల్లి అన్నారు.





# పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**దేవరుప్పుల సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన దరగాని రాములు తల్లి దరగాని సోమక్క, బత్తిని వెంకన్న తండ్రి బత్తిని యాదయ్య, బూడిద వెంకన్న తండ్రి నరసయ్య, భాషిపాక సోమయ్య, కందుల రాములు కుమారుడు సందీప్, కందుల అంజయ్య కూతురు లక్ష్మి వీరు వివిధ కారణాలచే మరణించగా శుక్రవారం వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి అనంతరం అదే గ్రామానికి చెందిన ఇంగే బిక్షపతి ప్రమాదవశాత్తు కాలు విరిగి చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా అతనిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ బాధిత కుటుంబాలు అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా మీకు మీ కుటుంబాలకు అండగా నిలుస్తుందని భరోసానిచ్చి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిపల్లి మహేష్ నక్క రమేష్ దుబ్బాక రత్నాకర్ రెడ్డి సుడిగెల హనుమంతు జేరిపోతుల సాయిలు పెద్ది రవీందర్ పంతం సోమయ్య కాశబోయిన నాగేష్ కాశబోయిన మల్లేష్ సుడిగెల స్వామి పెద్ది వెంకన్న రాములు బాషిపాక అంజయ్య భాషిపాక ఉప్పలయ్య పాముకుంట్ల శ్రీనివాస్ ఎండి షఫీ మూడ రవి ఆజ్మీరా రమేష్ దరగాని కృష్ణ మాసంపల్లి మల్లాజీ కత్తుల సుధాకర్ సులుగూరి మహేష్ రాజ్ కుమార్ మండల అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి ఏల సుందర్ జోగు సోమనసయ్య కూతాటి నరసింహులు గద్దం రాజు వంగ అర్జున్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చెరువు కొమ్ము తండా కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా భూక్యా రవీందర్



**- ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల అధ్యక్షుడు సిద్దన రమేష్**

**చెన్నారావుపేట ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ సూర్య..** చెన్నారావుపేట మండలం చెరువు కొమ్ము తండా లో నూతన గ్రామ కమిటీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం అనంతరం గ్రామాల్లో నూతన కమిటీల నియామకల్లో భాగంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ మాట్లాడుతూ చెన్నారావుపేట మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు ...ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు చెరువు కొమ్ము తండా గ్రామ అధ్యక్షులుగా భూక్య రవీందర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. .. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోగిలి వెంకట్ రెడ్డి,మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్,మాజీ ఎంపిటిసి రమ బాయి మైబుసింగ్ రాథోడ్,, మండల ఉపాధ్యక్షుడు ఈర్యా నాయక్,మండల కార్యదర్శులు భూక్య మోహన్ నాయక్, చెవ్వ వెంకన్న, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాస్కర్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు అమిరుద్దీన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, మండల కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి మాదారపు చరణ్ కుమార్, మండల కోశాధికారి చిప్ప లక్ష్మణ్,భూక్య సుమన్ నాయక్, కుర్ర,సుమన్ బోడ, రాందాస్, వాంకుడోతు స్వామి, భూక్య జేబాబు,భూక్య సుధాకర్,భూక్య రాజు, సేవ్య,బోడ హనుమ,కిషన్ తదితరులు పాల్గొన్నారు..



# ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వన మహోత్సవం

**- ప్రతి ఒక విద్యార్థి రెండు మొక్కలను దత్తత తీసుకోవాలి. ఇంచార్జీ హెచ్ ఎం బాలాజీ రావు**



**చెన్నారావుపేట ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ సూర్య** ఏక్ పేడ్ కే నాం 2.0” కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 50 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు పిన్నింటి బాలాజీ రావు మాట్లాడుతూ పర్యావరణ సంరక్షణలో ప్రతి విద్యార్థి బాధ్యతగా పాల్గొని, ఒక్కొక్కరు రెండు మొక్కలను పెంచాలని సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి మొక్కలు నాటడమే కాకుండా వాటిని కాపాడేందుకు శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. హెచ్ఎం తేజావత్ జయ ఆధ్వర్యంలో 300 మొక్కలు నాటిసంరక్షించడం టార్గెట్ గా పెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉదయ్ కుమార్ సిహెచ్ మాధవి, ఎల్ మొగిలి, కే మాధవి, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న,జూనియర్ అసిస్టెంట్ జాహేద్,క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# బాలలకు వచ్చింది ఉయ్యాలో బొడ్డెమ్మ పండుగ ఉయ్యాలో





**నెల్లికుదురు సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్(సూర్య)** తెలంగాణ రాష్ట్ర అతిపెద్ద పండుగబొడ్డెమ్మ మొదలుతొమ్మిది రోజులు ఆడిన తర్వాత పిత్నృ అమావాస్య మొదలు సద్దుల బతుకమ్మతో ప్రకృతిని పూజించే పండుగ మొత్తంగా 18రోజులునిర్వహిస్తారు. అందులో భాగంగానే శుక్రవారంమండల కేంద్రంలోని రంగనాయక స్వామి ఆలయ ప్రాంగణంలో(బట్టల బజార్) మహిళలు అందరు కలిసి బొడ్డెమ్మ గద్దెను అలంకరించి ఆటపాటలతో పూల సందడిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోసరిత,పద్మ, మంజుల, శ్రీదేవి,రాణి, లావణ్య, వాణి, అరుణ, సరోజన, శ్రీదేవి, సరిత, రమ, పుష్పలత, లావణ్య, శారద పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించేది ఇంకెన్నడు

**- చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వెంకట్రాములు**



**హనుమకొండ, సెప్టెంబర్ 12 ,మేజర్ న్యూస్ సూర్య,** రాష్ట్రంలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ఇంకెన్నడు పరిష్కరిస్తుందని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడుస్తున్నా చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులకు లక్ష రూపాయల వరకు రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చి నిధులు కూడా విడుదల చేసినట్టు ప్రకటించారని కానీ ఇంతవరకు ఏ ఒక్క కార్మికుడికి రుణమాఫీ కాలేదన్నారు. ఇప్పటికైనా బ్యాంకుల నుండి కార్మికుల రుణాల పూర్తి వివరాలను సేకరించి తక్షణమే నేతన్నల అన్ని రకాల రుణాలను మాఫీ చేసి తిరిగి రుణ సౌకర్యం కల్పించాలన్నారు. చేనేత అభయ హస్తం పథకం కింద చేనేత భరోసా నిధులు జియో ట్యాగ్ ఉన్న కార్మికుడికి రూ. 9వేలు , అనుబంధ కార్మికుడికి రూ. 3వేలు మొదటి విడతగా బ్యాంకు ఖాతాలో జమ చేస్తామన్న వాగ్దానం అమలు కోసం కార్మికులు ఇంకెంతకాలం ఎదురు చూడాలన్నారు. త్రిఫ్టు ఫండు పథకం కింద ప్రభుత్వం కార్మికులకు వేయాల్సిన డబ్బులు ప్రతి నెల నెల బ్యాంకు ఖాతాలోవేయాలని ఆయన డిమాండ్ చేశారు. 2012లో చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించబడ్డాయని 13 ఏళ్లు గడిచిన ఎన్నికలు నిర్వహించనందున సహకార వ్యవస్థ నిర్వీర్యమై సంఘాలు కార్మికులకు పని కలిపించలేక పోతున్నాయని ,సహకార ఎన్నికలు నిర్వహిస్తామని పదేపదే మాటలు చెప్పడం తప్ప ఆచరణలో లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే సహకార సంఘాలకు, టెస్కోకు ఎన్నికలు నిర్వహించాలని, కార్మికులకు ఇస్తున్న పెన్షన్ రూ. 6 వేలకు పెంచి అర్హత గల వారందరికీ ఇవ్వాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు.

# కాంప్లెక్స్ సమావేశాలను సందర్శించిన డీఈవో దక్షిణమూర్తి



**కేసముద్రం,సెప్టెంబర్ 12:** కేసముద్రం విలేజ్ జిల్లా పరిషత్ హైస్కూల్ లో జరుగుతున్న ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుల యూపీ లెవెల్ కాంప్లెక్స్ సమావేశాన్ని జిల్లా విద్యా శాఖాధికారి దక్షిణామూర్తి శుక్రవారం సందర్శించా రు. అలాగే మహబూ బాబాద్ జిల్లా టెక్స్ట్ బుక్స్ డిపోను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మహబూ బాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు కాంప్లెక్స్ సమావేశాల ద్వారా తమ బోధన సామర్థ్యాలను పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలన్నారు. అలాగే ఖాన్ అకాడమీ డిజిటల్ తరగతులను ఉపయోగించుకొని మెరుగైన ఫలితాలను సాధించాలన్నారు. అనంతరం జిల్లా పాఠ్యపుస్తకాల డిపోను పరిశీలించి పుస్తకాలను జాగ్రత్తగా భద్రపరచాలని అన్నారు. ఈనెల 15వ తారీకు నుండి పాఠ్య పుస్తకాలు (రెండవ భాగం), ఉల్లాస్ పుస్తకాలు, డిజిటల్ లెర్నింగ్ పుస్తకాలు, పదవ తరగతి అభ్యాస దీపికలు వివిధ మండలాలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ ఆజాద్ చంద్రశేఖర్, డి ఎస్ ఓ అప్పారావు, ప్రధానోపాధ్యాయులు వి. రాజశేఖర్, టెక్స్ట్ బుక్స్ డిపో మేనేజర్ చీకటి వెంకట్రాం నరసయ్య, శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పాఠశాలకు వెళ్లాలనే ఆసక్తి కలిగించాలి

- పాఠశాలను అందమైన బొమ్మలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి
- ఆట పాటలతో విద్య బోధన జరగాలి
- అధికారులకు సూచించిన అదనపు కలెక్టర్, జిల్లా విద్యా శాఖ అధికారి పింకేశ్ కుమార్



**పాలకుర్తి రూరల్ సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండల కేంద్రంలో శుక్రవారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సంబంధిత అధికారులు, మండల అధికారులతో పాలకుర్తి ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ప్రారంభించిన ప్రీ ప్రైమరీ తరగతులను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రీ ప్రైమరీ క్లాస్ చదువుతున్న విద్యార్థులను పరిశీలిస్తూ, విద్యార్థులు నేర్చుకుంటున్న అంశాలను అడిగి తెలుసుకొన్నారు. ప్రీ ప్రైమరీ తరగతి గదిని పరిశీలించి పిల్లలకు ఆకర్షిణియంగా ఉండే బొమ్మలను పెయింటింగ్ చేయాలని ఏజెన్సీ వారిని ఆదేశించారు. క్లాస్ రూమ్ లో గోడలకు డోర్స్ కి, కిటికీలకు, వరండాలో ఆకర్షణీయమైన కలర్స్ వేయాలని, అలాగే తెలుగు, ఇంగ్లీష్ ఆల్ఫాబెట్స్ సంబంధించిన అంశాలను పెయింటింగ్ చేయించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పాఠశాలలోని ఇతర తరగతి గదులను పరిశీలించి పాఠశాల చాలా ఆకర్షణీయంగా, అందంగా తీర్చిదిద్దారని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ను అభినందించారు. పాఠశాల గ్రంథాలయంను సందర్శించి గ్రంథాలయంలో వివిధ పుస్తకాలను చదువుతున్న విద్యార్థులతో పాటు కొద్దిసేపు కూర్చొని వారు చదువుతున్న పుస్తకాలను, వాటిలోని అంశాల గురించి విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థిని పిలిచి గ్రంథాలయ పుస్తకాన్ని చదువమని ప్రోత్సహించారు. పాఠశాల ఉపాధ్యాయులు అందర్నీ అభినందించారు. పక్కనే ఉన్న భవిత సెంటర్ ను సందర్శించి విద్యను అభ్యసిస్తున్న ప్రత్యేక అవసరాలు గల పిల్లలను పరిశీలించి వారికి సంబంధించిన అవసరాలను తెలుసుకున్నారు. అలాగే భవిత సెంటర్లో కూడా పిల్లలకు ఆకర్షణీయంగా ఉండడానికి రకరకాల పెయింటింగ్స్ వేయమని భవిత కేంద్రాన్ని అందంగా తీర్చిదిద్దాలని ఆ పెయింటింగ్ ఏజెన్సీ వారిని ఆదేశించారు. అదే మండలం లోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఈవెంట్ మేనేజ్మెంట్ , శృతివనం పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ వసంత, డిపిఓ స్వరూప, ఎ.ఎం.ఓ. శ్రీనివాస్, ఎం.ఈ.ఓ.నర్సయ్య, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ,మండల అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ కమ్యూనిస్టుల ఐక్యత కోసంకృషి చేసిన వ్యక్తి ఏచూరి

- సిపిఎం మండల కార్యదర్శి సైదులు
- ప్రధమ వర్ధంతి వేడుకలో ఘననివాళి



**నెల్లికుదురు సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్(సూర్య)** అంతర్జాతీయ కమ్యూనిస్టుల ఐక్యత కోసంకృషి చేసిన గొప్ప వ్యక్తి ఏచూరీ సీతారాంఅని సిపిఎం మండల కార్యదర్శిఈసంపెల్లి సైదులు అన్నారు. శుక్రవారం మండలంలోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాంఏచూరి ప్రధమవర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఇసంపెల్లి సైదులు మాట్లాడుతూ ఢిల్లీ జేఎన్టీయూ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకుడిగా,కేంద్ర కమిటీ సభ్యుడిగా పోలీట్ బ్యూరో సభ్యులుగా, రాజ్యసభ సభ్యులుగా,పార్టీ పధాన కార్యదర్శిగా,దేశంలోని రైతులు,వ్యవసాయ కార్మికులు,అసంఘటిత రంగ కార్మికులు,మధ్యతరగతి ప్రజల తరపున అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించారనిఅన్నారు. అంతర్జాతీయ కమ్యూనిస్టుల ఐక్యత కోసం కృషి చేసిన ఏచూరి గారి ఆశయాలు కొనసాగించడానికి మనందరంపనిచేయడమేఆయనకు మనంఇచ్చే నివాళిఅన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్, మచ్చవెంకన్న, ఐల్లెష్, నాగరాజు, వెంకన్న, నరేష్, పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మహిళా మృతి



పెద్దవంగర, సెప్టెంబర్ 12, (సూర్య న్యూస్) అనారోగ్యంతో మహిళ మృతి చెందిన సంఘటన పెద్దవంగర మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని కాన్వాయ్ గూడెం గ్రామానికి చెందిన తాండాల కళ్యాణి (30) గత వారం రోజుల నుండి జ్వరం రావడంతో మృతి చెందిందని ఆమె భర్త సతీష్ తెలిపారు. భార్య మరణం పై ఎవరిపై ఎటువంటి అనుమానం లేదని స్థానిక పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు చేశానని. శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని అప్పగిస్తామని స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది తెలిపారు.

# ప్రతి చిత్రాన్ని జ్ఞాపకంగా చిత్రీకరించడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర కీలకం

- ఎక్స్‌పో పోస్టర్ ను ఆవిష్కరించిన ఎస్సై సృజన్ కుమార్



**దేవరుప్పుల సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగనున్న ఫోటో ఎక్స్‌పో - 2025 సెప్టెంబర్ 19, 20, 21వ తేదీలలో హైదరాబాద్ నర్సింగిలో జరిగే కార్యక్రమానికి సంబంధించిన ఫోటోగ్రఫీ ఫెస్టివల్ వర్క్ షాప్ అవార్డ్స్ ఫ్యాషన్ షో ఎక్స్‌పో పోస్టర్ ను శుక్రవారం దేవరుప్పుల ఎస్సై సృజన్ కుమార్ స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి చిత్రాన్ని జ్ఞాపకంగా చిత్రీకరించడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర కీలకమని ఎక్స్‌పో కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఫోటోగ్రఫీ రంగానికి మరిన్ని అవకాశాలు తెచ్చే ఈ ఎక్స్‌పోలో అధునాతన సాంకేతిక పరికరాలు కొత్త ట్రెండ్స్ ప్రదర్శనకు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు ఉపాధ్యక్షులు నల్ల సతీష్ జిల్లా నాయకులు అమృతం ఆంజనేయులు గుగులోతు నరేందర్ సీనియర్ నాయకులు నల్ల లక్ష్మీపతి బండారు యాదగిరి గుమ్మడవెల్లి సోమేష్ కుటుంబ భరోసా ఇన్చార్జి వీరు నాయక్ వెంకట్ కుమార్ నరసింహ అలీఫ్ తదితర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.